నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 25 జనవరి 2026 16 పేజీలు



## రామగుండం సీపీ ఎదుట
# మావోయిస్టుల లొంగుబాటు

- ఆయుధాలు, అజ్ఞాతాన్ని వీడి..
జనజీవన స్రవంతిలో కలవండి...
-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

**సూర్య-గోదావరిఖని:**
నిషిద్ధ సిపిఐ (మావోయిస్ట్) పార్టీకి చెందిన ఎనిమిది మంది మిలీషియా, కొరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ సభ్యులు శనివారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా




## కోటి మంది మహిళలను కోటీశ్వర్లు చేయడమే
# సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- 7.20కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సంజయ్, జిల్లా కలెక్టర్ తో కలిసి శంకుస్థాపన.

**సూర్య, రాయికల్**
రాష్ట్రం లో ఇందిరా మహిళా శక్తి ద్వారా తెలంగాణ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వర్లు చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం అని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ,దివ్యంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.రాయికల్ పట్టణంలోని పద్మశాలి సంఘం ఆవరణలో రాయికల్ మున్సిపల్ పరిధిలో 7.20కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి శంకుస్థాపన చేసారు.అనంతరం మహిళా సంఘాలకు వడ్డీ లేని





## ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
సూర్య - సుల్తానాబాద్ (వివరాలు లోపలి పేజిల్లో)

## ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత

-ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్
సూర్య రాజన్న సిరిసిల్ల (వివరాలు లోపలి పేజిల్లో)

## ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
సూర్య వేములవాడ (వివరాలు లోపలి పేజిల్లో)

# ఆన్లైన్‌లోనే ఇసుక బుకింగ్

- ప్రయోగాత్మకంగా కరీంనగర్‌లో
- ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక ఆప్షన్
- టీజీఎండీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, మైన్స్ & జియోలజీ డైరెక్టర్ భవేశ్ మిశ్రా

సూర్య కరీంనగర్ ప్రతినిధి




## క్రిప్టో కరెన్సీ ఆశ చూపి
# నిలువు దోపిడీ

- 'ఈగల్ కాయిన్' పేరుతో రూ. లక్షల్లో వసూళ్లు
- సిరిసిల్లలో ఆరుగురిపై కేసు నమోదు

సూర్య రాజన్న సిరిసిల్ల



# రామగుండం సీపీ ఎదుట మావోయిస్టుల లొంగుబాటు

*(మొదటి పేజీ తరువాయి)*

ఎదుట లొంగిపోయారు. ఈ మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లొంగిపోయిన మావోయిస్టుల వివరాలను సీపీ వెల్లడించారు. లొంగిపోయిన ఎనిమిది మంది వారు మిలీషియా, కొరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ వంటి విభాగాల్లో క్రియాశీలకంగా పని చేసినట్లు తెలిపారు. వీరు ప్రధానంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్, తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. లొంగిపోయిన వారిలో జగిత్యాల జిల్లా చెగ్యాం గ్రామానికి చెందిన ధర్మాజీ శ్రీకాంత్ 2019 నుండి మావోయిస్టు పార్టీ కొరియర్?గా పనిచేశాడని, 2024లో వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు కావడం జరిగిందని, జైలు నుండి విడుదలైన తదుపరి మళ్లీ తిరిగి ఛత్తీస్?గఢ్?లో మావోయిస్టు పార్టీలో చేరి, పార్టీ మెంబర్?గా ప్రమోషన్ పొందినట్లు తెలిపారు. కంకనాల రాజిరెడ్డి, ఆజాద్, దామోదర్ వంటి సీనియర్ మావోయిస్టు నాయకులకు కొరియర్?గా శ్రీకాంత్ పనిచేశాడు. ఛత్తీస్?గఢ్ కు చెందిన పొడియం కాములు 30 సంవత్సరాలు గా మిలీషియా కమాండర్ గా ఉంటూ స్థానిక మిలీషియా సమీకరణ, నాయకత్వంలో కీలక పాత్ర పోషించాడు. ముడియం జోగ చైతన్య నాట్య మండలితో సంబంధం కలిగి, సాంస్కృతిక ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నాడు. కుంజం లక్కె అనే మహిళ భద్రు ఆధ్వర్యంలో పనిచేసింది. ఆంధ్ర ఎన్?కౌంటర్?లో తప్పించుకుంది. ఆ ఎన్?కౌంటర్?లో వరంగల్?కు చెందిన మాచెర్ల యేసోబు అలియాస్ జగన్ (ఆర్.సి.ఎం) చనిపోయినట్లు తెలిపారు. మోడెం భీమ మిలీషియా సభ్యుడు, మావోయిస్టు పార్టీకి సంబంధించి స్థానిక సహాయక కార్యకలాపాల్లో పాల్గొనడం జరిగింది. అదే విధంగా కుంజం ఉంగా స్థానిక గూడాచర్య సమాచారం సేకరణ, లాజిస్టిక్స్ బాధ్యతలు నిర్వహించాడు. ముడికం సుక్రం మిలీషియా సభ్యుడు, ముడియం మంగు జంగిల్ కమిటీ మిలీషియా సభ్యుడు అని సీపీ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, పోలీసు శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహకారాలు, లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను తెలుసుకుని, తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడిపేందుకు జనజీవన స్రవంతిలోకి ఆ ఎనిమిది మంది వచ్చినట్లు చెప్పారు. శ్రీకాంత్ ఒక్కడే తెలంగాణ కి చెందినవాడు, కాగా మిగిలిన వాళ్ళందరూ ఛత్తీస్?గఢ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా, గంపూర్ గ్రామం, గంగేలురు పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన వారిని వెల్లడించారు. ఇంకా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు జన జీవన స్రవంతి లోకి రావాలని, తెలంగాణ మావోయిస్టులు వారి సొంత గ్రామాలకు తిరిగి వచ్చి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అజ్ఞాత మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి వస్తే వారికి తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టులకు ఇచ్చే పునరావాస పథకాలు, ఇతర సహాయ సహకారాలు అందుతాయని తెలిపారు. కరీంనగర్, అదిలాబాద్ ఉమ్మడి జిల్లాలకు చెందిన మావోయిస్టులు పోరు ఆపి..ఆయుధాలు, అజ్ఞాతాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలవాలని సీపీ పిలుపునిచ్చారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ లు రాజేంద్ర ప్రసాద్, భీమేష్, ఆర్ఐ శేఖర్, ఆర్ఎస్ఐ లు వెంకట్, శివ తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వర్లు చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం.

*(మొదటి పేజీ తరువాయి)*

రుణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్రాజెక్ట్, బస్సు లు,వ్యాపారాలు,క్యాంటీన్,ప్రభుత్వ ఏక రూప దుస్తులు,ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడ ం జరిగిందన్నారు .ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా చీరల పంపిణీ,నూతన రేషన్ కార్డులు పంపిణీ తో సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ఆహార భద్రత లో భాగంగా సన్న బియ్యం అందజేసిన ఘనత,200 యూనిట్ల ఉచిత కరెంట్,ఉచిత బస్సు సబ్సిడీ సిలిండర్,ఇందిరమ్మ ఇళ్ల పథకం లో భాగంగా విడతల వారిగా లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు.12శాతం వడ్డీ కి తెచ్చి ప్రజల నెత్తిన కెసిఆర్ ప్రభుత్వం పెద్ద భారం మోపారని అన్నారు.ఎమ్మెల్యే వినతి మేరకు రాయికల్ లో అన్ని కుల సంఘాల అభివృద్ధి కి,స్మశాన వాటిక,చర్చి,మజీద్ ల అభివృద్ధి కి నిధులు మంజూరు చేస్తా అన్నారు.



**నన్ను నమ్ముకుని గెలిపించిన ప్రజలకు నిరంతరం సేవా చేస్తా.. ఎమ్మెల్యే సంజయ్ కుమార్.**

తనను నమ్మి గెలిపించిన నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం అభివృద్ధి కి కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో రాయికల్ పట్టణం లో గతంలో పని చేసిన కాంట్రాక్టర్లకు 3 కోట్ల బిల్లులు కాంట్రాక్టర్ లకు చెల్లింపు చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం లో 3 కోట్ల90లక్షల పనులు రాయికల్ పట్టణం లో చేయటం జరిగిందని,82 లక్షలతో నూతన పనులకు అనుమతులు రావడం జరిగిందన్నారు. నగరాభివృద్ధి స్కీమ్ లో 15 కోట్ల తో రాయికల్ పట్టణ అభివృద్ధి కి ముఖ్యమంత్రి నిధులు మంజూరు అయ్యాయని, 7.20 కోట్ల లో మున్సిపల్ పార్కు అభివృద్ధి,డివైడర్ పనులు,రోడ్ల డ్రైనేజీ లు పనులు,జంక్షన్ ల అభివృద్ధి, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ,పెద్ద డ్రైనేజీలకి పనులు చేపట్టడం జరిగిందన్నారు.

**మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి**

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.రాయికల్ పట్టణ మహిళా సంఘాలకు 11,29,571 రూపాయల వడ్డీలేని రుణాలు పంపిణీ అదేవిధంగా రాయికల్ మున్సిపల్ కు 15 కోట్ల రూపాయల నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు కూడా జిల్లాలో అనేక కార్యక్రమాలు చేస్తున్నారని అందువలన రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇదే ఉత్సాహంతో మహిళా సంఘాలు మరిన్ని కార్యక్రమాలు చేపట్టి వృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్,ఆర్డీవో మధు సూదన్,మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్,తహసీల్దార్ నాగార్జున,మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు, ఎంపిడివో చిరంజీవి, మహిళా సంఘం సభ్యులు,వివిధ స్థాయి ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిప్టో కరెన్సీ ఆశ చూపి నిలువు దోపిడీ

**సూర్య రాజన్న సిరిసిల్ల**

క్రిప్టో కరెన్సీ మాయలో పడి జనం నిలువునా మోసపోతున్నారు. తక్కువ కాలంలోనే కోట్లు సంపాదించవచ్చన్న కేటుగాళ్ల మాటలు నమ్మి లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 'ఈగల్ కాయిన్' పేరుతో జరిగిన భారీ మోసం వెలుగులోకి వచ్చింది. మల్టీ లెవల్ మార్కెటింగ్, చైన్ సిస్టమ్ పేరుతో అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేసిన ఆరుగురు వ్యక్తులపై సిరిసిల్ల పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. సిరిసిల్ల సీఐ కృష్ణ కథనం ప్రకారం పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన ముచ్చ రాజేందర్‌కు నిందితులు పరిచయమై, ఈగల్ కాయిన్ అనే ఆన్‌లైన్ కంపెనీలో ఇన్వెస్ట్ చేస్తే కళ్లు చెదిరే లాభాలు వస్తాయని నమ్మించారు. 18 నెలల్లో 11 లక్షల పెట్టుబడికి ఏకంగా 30 లక్షలు వస్తాయని ఆశ చూపారు. వారి మాటలు నమ్మి పెట్టుబడి పెట్టిన రాజేందర్‌కు కేవలం 1.20 లక్షలు మాత్రమే వెనక్కి వచ్చాయి. మిగిలిన అసలు డబ్బుల కోసం నిందితులను సంప్రదించగా వారు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.బాధితుడి ఫిర్యాదు మేరకు పట్టణ ఇన్‌స్పెక్టర్ కృష్ణ రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టారు. మోసానికి పాల్పడిన పాశికంటి లవన్ కుమార్, దోమల ప్రవీణ్, ఆడెపు శ్రీధర్, వంగరి



వేణుగోపాల్, మంచికట్ల సుధాకర్, సుభాష్ అనే ఆరుగురిపై కేసు నమోదు చేశారు. ఈ కంపెనీ ముసుగులో నిందితులు భారీగా కమీషన్లు తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈగల్ కాయిన్ పేరుతో ఇంకా ఎవరైనా మోస పోయి ఉంటే వెంటనే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీఐ కృష్ణ కోరారు. ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నమ్మ శక్యం కాని లాభాలను ఆశ చూపే స్కీమ్‌ల్లో పెట్టుబడులు పెట్టి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన హెచ్చరించారు.

# ఆన్లైన్ లోనే ఇసుక బుకింగ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే ఇసుక బుకింగ్ విధానం ప్రవేశ పెట్టనుందని రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ (TGMDC) వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, మైన్స్, జియోలజీ డైరెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని 4 జిల్లాల్లో ఆన్లైన్ విధానం అమలు చేయనున్న నేపథ్యంలో కరీంనగర్ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులతో TGMDC అవగాహనా సమావేశం నిర్వహించింది.ఈ సమావేశంలో TGMDC వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ ఇసుక ఆన్లైన్ ప్రక్రియలో భాగంగా 'మన ఇసుక వాహనం' యాప్ ద్వారా ఆన్?లైన్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెడుతోందని అన్నారు. ఈ నూతన విధానం ద్వారా వినియోగదారులకు ఇసుక సరఫరాను మరింత పారదర్శకంగా మార్చడమే కాకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఇసుకను పొందేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. దీనివల్ల భవన నిర్మాణ రంగంలో ఇసుక కొరత తీరడమే కాకుండా, అక్రమ రవాణా అరికట్టవచ్చని అన్నారు. పూర్తిగా ఆన్లైన్ లోనే రవాణా జరగాలని, మాన్యువల్ రసీదులు జారీ చేయవద్దని తెలిపారు. ఇందిరమ్మ నిర్మాణం కోసం ఈ యాప్ లో ప్రత్యేక ఆప్షన్ ఇచ్చామని తెలిపారు. 25 క్యూబిక్ మీటర్ల ఇసుకను ఇందిరమ్మ లబ్ధిదారులు పొందవచ్చని అన్నారు. ప్రయోగాత్మక జిల్లాల అనంతరం ఇసుక నిల్వలు ఉన్న రాష్ట్రంలోని సుమారు 16 జిల్లాల్లో ఈ విధానం ప్రవేశపెడతామని తెలిపారు. ఇసుక అవసరం ఉన్నవారు మొబైల్లో మన ఇసుక వాహనం యాప్ డౌన్లోడ్ చేసుకుని బుక్ చేసుకోవాలని, లేదా TGMDC ఆన్లైన్ లో బుక్ చేసుకోవాలని తెలిపారు. స్మార్ట్ ఫోన్లు లేనివారు గ్రామపంచాయతీ కార్యదర్శులని సంప్రదించి బుక్ చేసుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మన ఇసుక వాహనం ఆన్?లైన్? బుకింగ్? విధానం అమలు కోసం జిల్లాను ఎంపిక చేసినందున అధికారులు నిబద్ధతతో పనిచేసి విజయవంతమయ్యేలా చూడాలని అన్నారు. తహశీల్దార్లు పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని, ఆర్డీవోలు పర్యవేక్షించాలని ఆదేశించారు. రెవిన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, రవాణాశాఖ అధికారులు సమన్వయంతో నూతన ఇసుక విధానానికి అనుగుణంగా పని చేయాలన్నారు. కొత్త పాలసీకి అనుగుణంగా 15 రోజుల్లోగా ఏర్పాట్లు తీసుకోవాలని, సందేహాలు ఉంటే TGMDC అధికారులతో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయరాజ్, ప్రాజెక్టు మేనేజర్ రాధాకృష్ణ, తహశీల్దార్లు, మైనింగ్, హౌసింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా అల్ఫోర్స్ గర్ల్స్ ఇ-టెక్నో పాఠశాల "తరంగ్" వార్షికోత్సవం

**సూర్య కరీంనగర్**



అల్ఫోర్స్ గర్ల్స్ ఇ-టెక్నో పాఠశాల "తరంగ్" వార్షికోత్సవ వేడుకలు స్థానిక రేకుర్తి రోడ్‌లోని ప్రైవేట్ వేడుక మందిరంలో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి LRAT ఛైర్పర్సన్, అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ డి.సాధన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచే నైతిక విలువలు, క్రమశిక్షణ అలవర్చాలని, సమాజాభివృద్ధికి తోడ్పడేలా ప్రోత్స హించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలకు అవసరమైన వనరులు కల్పిస్తూ నిరంతరం ప్రోత్సహించాలన్నారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి పుస్తక పఠనంపై దృష్టి పెట్టాలని, తరగతుల్లో నేర్చుకున్న విషయా లను పునఃసమీక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 25 జనవరి 2026



## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

**- ఉన్నత స్థానాలకు ఎదగాలి - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- ఐడీఓసీలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం**




**సూర్య రాజన్న సిరిసిల్ల**

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఫ్లెక్సీపై బాలికలను ఉద్దేశించి లిమ్సె ఇస్ ద లిమిట్‌లి అని రాశారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ విద్యాలయాల్లో వ్యాస రచన, డ్రాయింగ్, స్పీచ్ ఇతర పోటీలు నిర్వహించగా, విద్యార్థులు గీసిన చిత్రాలను పరిశీలించి.. అభినందించారు. విజేతలకు ఇంచార్జి కలెక్టర్ చేతుల మీదుగా డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ బాలికలు...బాలుర మధ్యలో ఉన్న జనాభా సంఖ్య అంతరం తగ్గాలని పేర్కొన్నారు. పలువురు మహిళలు ఉన్నత స్థానాల్లో ఉండగా వారి విజయగాథలు వివరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒడిశా రాష్ట్రంలోని మారుమూల ప్రాంతం నుంచి తన రాజకీయ జీవితం ప్రారంభించి, ఎన్నో ఇబ్బందులను అధిగమించి దేశ రాష్ట్రపతి స్థాయికి ఎదిగారని తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల నుంచి మేరికోమ్ ఎన్నో కష్టాలను ఎదుర్కొని బాక్సింగ్ లో విశేష ప్రతిభ చూపి ప్రపంచ క్రీడల్లో పతకాలు సాధించారని గుర్తు చేశారు. ఇరా సింఘాల్ 62 శాతం వైకల్యం ఉన్నా 2014 యూపీఎస్సీ పరీక్షల్లో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించి, ఐఏఎస్‌గా సేవలు అందిస్తు న్నారని తెలిపారు. ఎన్నో ఇబ్బందులు, అడ్డంకులు ఉన్నా వారు ఉన్నత స్థానాలకు ఎదిగారని వివరించారు. విద్యార్థినులు సానుకూల దృక్పథంతో మంచి ప్రణాళిక ప్రకారం చదవాలని ఉన్నత స్థానాలకు ఎదగాలని, వివిధ ఉపాధి కల్పించే వృత్తుల్లో, ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీఓ రాధాబాయి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**సూర్య సిరిసిల్ల టౌన్**



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల తర్వాత సిరిసిల్ల పట్టణానికి మంజూరైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం పద్మనాయక కళ్యాణ భవనంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూపారెడ్డి హాజరై లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. సిరిసిల్ల పట్టణానికి 255 కళ్యాణ లక్ష్మి చెక్కులకు రెండు కోట్ల 95 లక్షల 80 వేల విలువ గల వాటిని 39 వార్డులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వరూప రెడ్డి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం నిరుపేదలకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుందని అన్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు భారం కావద్దని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు మహిళలకు అన్ని పథకాలలో పెద్దపీట వేస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఆర్డీవో వెంకటేశ్వర్లు, తాసిల్దార్ మహేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుపు శ్రీదేవి, ఆడెపు చంద్రకళ, కాముని వనిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నియంత్రణకు సమన్వయంతో కృషి

**- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**- మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ చంద్రయ్య, అధికారులతో సమీక్ష**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికా రులను ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. డ్రగ్స్, గంజాయితో కలిగే ఇబ్బందులపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, వివిధ రకాల పోటీలు నిర్వహించాలని సూచించారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, అదే సమయంలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. సమావేశంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ పాల్గొన్నారు.

## సిఎం కప్ క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో "గాలిపల్లి"ని నిలపాలి

**- సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి**

**- గాలిపల్లిలో సీఎం కప్ క్రీడల నిర్వహణ**

**సూర్య ఇల్లంతకుంట**



ప్రభుత్వం పాఠశాలల్లో నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడల్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయిలో గాలిపల్లి పేరు నిలపాలని సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సీఎం కప్ క్రీడలను సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడాకారులు సీఎం కప్ క్రీడల్లో మంచి ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయిలో గాలిపల్లి పేరు నిలబెట్టాలని, నిరంతరం క్రీడలను ప్రాక్టీస్ చేస్తే క్రీడలతో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. వాలీబాల్, కబడ్డీ క్రీడల షో మ్యాచ్‌ను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాగుల శ్రీకాంత్ గౌడ్, వార్డు సభ్యులు, ఈతరం యువజన సంఘం అధ్యక్షులు సుధగోని శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇంచార్జి కలెక్టర్ అభినందన

**- విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులపై ఆరా**


**సూర్య రాజన్న సిరిసిల్ల**

సైన్స్ ఫెయిర్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. హైదరాబాద్‌లో ఈ నెల 19వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు సౌత్ ఇండియా లెవెల్ సైన్స్ ఫెయిర్‌లో జిల్లా నుంచి పాల్గొన్న ప్రాజెక్టులలో జడ్పీ ఉన్నత పాఠశాల ఇల్లంతకుంట పాఠశాల విద్యార్థినిలు రేష్మ, సహస్ర, గైడ్ టీచర్ మహేష్ చంద్ర ఆధ్వర్యంలో సౌత్ ఇండియా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. జడ్పీ ఉన్నత పాఠశాల దమ్మన్న పేట విద్యార్థిని నందిని గైడ్ టీచర్ సంపత్ తెలంగాణస్థాయిలో మొదటి స్థానం, టీచర్ ప్రదర్శనలో చందుర్తికి చెందిన కాపిల్ల నరేష్ తెలంగాణ స్థాయిలో తృతీయ స్థానం, కర్ణాటక రినోవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ లిమిటెడ్ వారి ప్రత్యేక అవార్డు రాచర్ల బొప్పాపూర్ విద్యార్థి శ్రవణ్ తేజ గైడ్ టీచర్ భాస్కర్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులు, గైడ్ టీచర్లు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను శనివారం కలిసారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. వివిధ ప్రాజెక్టులు రూపొందించి ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ఇస్రోకు తీసుకువెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డిని ఆదేశించారు. ఇక్కడ జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య, అధికారులు తదితరులు ఉన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఎల్ఓసి మంజూరు

**సూర్య బోయినపల్లి**





మండలం నిలోజిపల్లి గ్రామానికి చెందిన పెంతాల సంపత్ గంత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఆపరేషన్ నిమిత్తం ఆర్థిక సహాయం కొరకు సర్పంచ్ అనుముల భాస్కర్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రెండు లక్షల ఎల్ఓసి మంజూరు చేయించారు. ఈ సందర్భంగా బాధితుని కుటుంబ సభ్యులు తమకు ఆపత్కాలంలో ఆర్థిక సాయం అందించి అండగా నిలిచినందుకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు సర్పంచ్ భాస్కర్‌కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

## - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య కోరుట్ల**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళల సంక్షేమాన్ని ప్రధాన అజెండాగా తీసుకొని అనేక వినూత్న పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మహిళలకు ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఆయన స్పష్టం చేశారు.జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి మాటాడుతూ, మహిళలకు తొలిసారిగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఈ పథకం వల్ల ఉద్యోగాలు, విద్య, వైద్యం తదితర అవసరాల కోసం మహిళలు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ప్రయాణం చేయగలుగుతున్నారని తెలిపారు. అదేవిధంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం బాటలు వేస్తోందన్నారు. చిన్న వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాల ద్వారా మహిళలు కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకునే అవకాశం కలుగుతోందని మంత్రి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులతో పాటు వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కులను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అందజేశారు. ఈ పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థికంగా ఎంతో సహాయపడుతున్నాయని ఆయన అన్నారు.కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని అమలు చేస్తున్న పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో గణనీయమైన మార్పులు తీసుకొస్తున్నాయని తెలిపారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి మహిళకు చేరేలా క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## - అదనపు కలెక్టర్ బి.ఎస్.లత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లోని జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. జగిత్యాల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జనవరి 26 గణతంత్ర దినోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. వేదిక నిర్మాణం, పతాకావిష్కరణ స్థలం, సాంస్కృతిక కార్యక్రమాల ప్రాంగణం, స్టాల్స్, పార్కింగ్, భద్రతా చర్యలు వంటి అంశాలను ప్రత్యక్షంగా సమీక్షించారు. కార్యక్రమాలకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్,డిఆర్‌డిఓ మున్సిపల్ సంబంధిత అధికారులతో సమన్వయం పెంచుతూ భద్రతా బందోబస్తును, ఏర్పాట్లను ఘనంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు ప్రజలకు అవసరమైన నీటి సదుపాయాలు, వైద్య సిబ్బంది, శానిటేషన్ వ్యవస్థలను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. పేర్కొన్నారు. పతాకావిష్కరణ అనంతరం జరిగే అట్టహాసపూరిత పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించారు.విధుల్లో ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆమె సూచించారు.ప్రభుత్వ గౌరవాన్ని నిలబెట్టేలా అన్ని ఏర్పాట్లు నాణ్యతతో చేయాలని అన్నారు.జిల్లా ప్రజలంతా గణతంత్ర దినోత్సవాన్ని గౌరవంగా, దేశభక్తి వాతావరణంలో జరుపుకోవాలని ఆహ్వానించారు. ఈ పరిశీలనలో ఆర్డీవో మధు సూదన్, డిఆర్డిఏ రఘువరన్, డిపిఆర్వో నరేష్, మున్సిపల్ కమిషనర్ స్పందన, కలెక్టరేట్ ఏ.వో హకీం, ఎపిడి సునీత, ఎమ్మార్వో రామ్మోహన్, రెవిన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, డిఆర్డిఏ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కొండగట్టు ఈవో దురుసు ప్రవర్తనపై చర్యలు తీసుకోవాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో అర్చకులపై దేవస్థానం ఈఓ దురుసుగా వ్యవహరించిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ నెల 24న అర్చకులను పరుష పదజాలంతో దూషిస్తూ అవమానకరంగా మాట్లాడిన తీరును ఖండిస్తూ ధూపదీప నైవేద్య అర్చక సంఘం జగిత్యాల జిల్లా శాఖ శనివారం గట్టి నిరసన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కొండగట్టు దేవస్థానం అర్చకులకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ సంఘీభావ కార్యక్రమం నిర్వహించారు. అర్చకుల గౌరవం, సంప్రదాయాలు, దేవాలయ ఆచార వ్యవస్థను కించపరిచే విధంగా అధికారుల ప్రవర్తన ఉండకూడదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ధూపదీప నైవేద్య అర్చక సంఘం నాయకులు నాగరాజు మహేంద్ర చార్య, తిరుక్కోవేల గోపాలస్వామి, శ్రీ పెరంబుదుర్ కిరణ్ స్వామి, అలువాల శ్రీధర్ స్వామి, కూర్మచలం లక్ష్మీనారాయణతో పాటు పలువురు అర్చకులు పాల్గొన్నారు. అర్చకులు మాట్లాడుతూ దేవాలయాల్లో సేవ చేసే అర్చకులపై అధికారుల దురుసు ప్రవర్తన సహించేది కాదు. ఇది కేవలం వ్యక్తిగత అవమానం కాదు సంప్రదాయ ధర్మ వ్యవస్థపై దాడి అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత ఈఓపై కఠిన చర్యలు తీసుకోవాలని, అర్చకుల గౌరవాన్ని కాపాడేలా స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని అర్చక సంఘం డిమాండ్ చేసింది. దేవాలయ పరిపాలనలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అధికారులు భక్తుల విశ్వాసాన్ని, అర్చకుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయకుండా సంయమనం పాటించాల్సిన అవసరం ఉందని సంఘ నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ప్రైవేటు ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులను, ల్యాబ్‌లను డిఎం అండ్ హెచ్‌వో డా.సుజాత శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న సిబ్బంది,రిజిస్ట్రేషన్‌లో నమోదైన సిబ్బంది పోల్చి చూశారు. రిజిస్ట్రేషన్‌లో ఉన్న అర్హత గల సిబ్బంది మాత్రమే ఆసుపత్రిలో పనిచేయాలని, ఒకవేళ సిబ్బంది ఎవరైనా మారినచో వెంటనే అనుమతి పొందిన తర్వాత మాత్రమే వారిని పనిలోకి తీసుకోవాలని అన్నారు. ఆస్పత్రులు ల్యాబ్ వ్యర్థాలను బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా మాత్రమే నిర్మూలించాలని, ఎట్టి పరిస్థితుల్లో మున్సిపల్ వాహనాలకు ఇవ్వరాదని అన్నారు. ఆస్పత్రి స్థాపన నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఒకవేళ నిబంధన ఉల్లంగించిచో, ఆసుపత్రిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోబడతాయని, ఆసుపత్రి అనుమతి రద్దు చేయబడుతుంది అని హెచ్చరించారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన తహసీల్దార్

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీలక్ష్మి నర్సింహా ఏజెన్సీ ఎలక్ట్రికల్ ఏప్లంబింగ్ మోటార్స్ క్యాలెండర్‌ను తహసీల్దార్ సుజాత ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ హరీష్, చైర్మన్ శ్రీనివాస్, గిర్ధవర్ రాహుల్,ముప్పాళ రాంచందర్ రావు,కోలుముల రమణ, సాగ్రామట్, ఆలయ ధర్మకర్తలు, ప్రొపెటర్ గుర్రం రవి పాల్గొన్నారు.

# జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు

**- ఓటింగ్ సరళి పై విద్యార్థులకు అవగాహన చేసిన ఆర్.డి.ఓ**

**సూర్య కోరుట్ల రూరల్**




మండలంలోని కల్లూరు గ్రామంలోని కస్తూరి భా గాంధీ గురుకుల పాఠశాలలో జరిగిన జాతీయ ఓటరు దినోత్సవ వేడుకల్లో ఆర్‌డీవో జీవాకర్ రెడ్డి,జిల్లా విద్యాధికారి కె.రాము,తహశీల్దార్ కృష్ణ చైతన్య పాల్గొని విద్యార్థులకు ఎలక్షన్స్‌లో ఓటరు యొక్క పాత్ర,మంచి నాయకున్ని ఏ విధంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోవాలి,నేటి బాలలే రేపటి పౌరులు భవిష్యత్తులో మంచి నాయకులను ఏ విధంగా ఎన్నుకోవాలి,ఓటింగ్ సరళిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జరిగిన డ్రాయింగ్,పెయింటింగ్,వ్యాసరచన పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం,జిల్లా సెక్టోరియల్ అధికారి చంద్ర శేఖర్, రెడ్డి,స్పెషల్ ఆఫీసర్ రజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం

**సూర్య కొడిమ్యాల**



మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం జాతీయ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై 2024-25సంవత్సరానికి సోషల్ ఆడిట్ సిబ్బంది,అన్ని శాఖల అధికారులతో సామాజిక తనిఖీ సమన్వయ సమావేశాన్ని ఎంపీడీఓ స్వరూప ఆధ్వర్యంలో నిర్వహించారు. 24 గ్రామ పంచాయితీలలో ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించి గ్రామాలలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఆడిట్ చేయడం జరుగుతుందని, సంబంధిత అన్ని శాఖల అధికారులు సోషల్ ఆడిట్ సిబ్బందికి సహకరించాలని ఎంపీడీవో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ సతీష్,ఎస్ఆర్పీ సంజీవచారి టీం, ఏఈ పిఆర్ చంద్రశేఖర్, అధికారులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

**సూర్య మల్లాపూర్**



మండలంలోని రత్నాపూర్ గ్రామ అంగన్ వాడీ కేంద్రంలో కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమాల్లో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, గర్భవతులకు సీమంతం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గొండ రాజేంధర్ మాట్లాడుతూ...అంగన్ వాడీ కేంద్రంలో అందిస్తున్న పౌష్టికాహారం ఆవశ్యకతను వివరించారు. ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది, అంగన్ వాడీ టీచర్లు, అందిస్తున్న సలహా సూచనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్,ఏఎన్ఎం భాగ్య, అంగన్ వాడీ టీచర్లు షరణ్య, శశికళ, ఆశా కార్యకర్తలు విజయ, లావణ్యలు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపల్‌లో 15 కోట్లతో అభివృద్ధి

## - కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే మరింత అభివృద్ధి - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య - సుల్తానాబాద్**

సుల్తానాబాద్ అభివృద్ధియే ధ్యేయంగా 15 కోట్లతో పలు నిర్మాణపు పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని 1వ వార్డులో 1.31 కోట్లు, 2వ వార్డులో 96 లక్షలు, 3వ వార్డులో 47 లక్షలు, 4వ వార్డులో 73 లక్షలు,5 వ వార్డులో 94 లక్షలు, 6 వ వార్డులో 1.05 కోట్లు,7వ వార్డులో 97 లక్షలు,8వ వార్డులో 1.49 కోట్లు,9వ వార్డులో 50 లక్షలు, 10వ వార్డులో 63 లక్షల రూపాయలు నిధులతో పలు అభివృద్ధి పనులకు స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే విజయ రమణా రావు శంకుస్థాపనలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ ఇప్పటికే రూ.20 కోట్లతో సుల్తానాబాద్ పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. పట్టణంలోని చెరువు రోడ్డు కట్ట రాజీవ్ రహదారి నుండి పాత జెండా, శివాలయం, ఇందిరా నగర్ వరకు సిసి రోడ్డు నిర్మాణం, అలాగే, పాత జెండా నుండి మున్సిపల్ కార్యాలయం వరకు సిసి రోడ్డు



నిర్మాణం, పూసల చౌరస్తా రాజీవ్ రహదారి నుండి పూసల చెరువు సమీప వరకు సిసి రోడ్డు, డివైడర్లు, అందమైన సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సుల్తానాబాద్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి శాంతినగర్ వరకు కాల్వ శ్రీరాంపూర్ రోడ్డును రూ.16 కోట్లతో విస్తరణ పనులు, నిర్మాణం చేయడం జరుగుతుందని త్వరలోనే పనులు పూర్తవుతాయని తెలిపారు. త్వరలోనే ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, మున్సిపల్ ఆఫీస్‌లకు నూతన భవనాలు, రూ.8.50 కోట్లతో చెరువు కట్ట ను మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి పాలకులు సుల్తానాబాద్ పట్ల వివక్ష, నిర్లక్ష్యం చూపించారని తెలిపారు. తాను పుట్టిన ఊరు శివపల్లి అయినప్పటికీ పెరిగింది మాత్రం సుల్తానాబాద్ లోని, అందుకే ఆ మమకారంను అభివృద్ధి పనుల్లో చూపిస్తానని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్య పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విను పాల ప్రకాష్ రావు, మున్సిపల్ కమిషనర్ తిప్ప రాజు రమేష్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, శ్రీగిరి శ్రీనివాస్, సాయిరి మహేందర్, గాజుల రాజమల్లు, పన్నాల రాములు, అమీర్ శెట్టి రాజలింగం, తిరుపతి, కుమార్ కిషోర్,ఊట్ల రమ వరప్రసాద్, వేగోళం అబ్బయ్య గౌడ్, బిరుదు సమత కృష్ణ, ఊట్ల వర ప్రదీప్, చింతల సునీత రాజు, గరిగే శ్రీనివాస్, దున్నపోతుల రాజయ్య, గాదాసు రవీందర్,ఈర్ల శేఖర్, తొర్రికొండ ప్రభాకర్, సముద్రాల విష్ణు, దున్నపోతుల మధు, ధన నాయక్ శ్రీనివాసరావు, గాజుల హరీష్, అమీనుద్దీన్ నన్ను, మేడి శ్రీనివాస్, న్యాతరి శ్యాంసుందర్, న్యాతరి దేవేందర్‌లతోపాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - సుల్తానాబాద్ మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్

**సూర్య - సుల్తానాబాద్**

ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సుల్తానాబాద్ మండలంలోని పూసాలలోని ఎంపిపిఎస్, పల్లె దవాఖానా, భూపతి పూర్‌లోని కేజీబీవీ, బీసీ బాలుర గురుకుల పాఠశాల, సుల్తానాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తా, గర్రెపల్లి లోని ఎస్సీ రెసిడెన్షియల్ కళాశాలలను జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూపతి పూర్ కేజీబీవీలోని 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహించి ప్రతి ఒక్కరికి 90 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేజీబీవీ కాంపౌండ్ వాల్, మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని అన్నారు. పూసాల ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రాథమిక విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేశారు. ప్రాథమిక విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు



ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఎఫ్.ఆర్.ఎస్ విధానం ద్వారా హాజరు నమోదు చేయాలని అన్నారు. పాఠశాలలో ఎఫ్. ఎల్. ఎన్ అమలు పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. గర్రెపల్లి లోని ఎస్సీ రెసిడెన్షియల్ కళాశాలలో జరుగుతున్న పర్యావరణ పరీక్షను కలెక్టర్ పరిశీలించారు. కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని, రాబోయే పబ్లిక్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించే విధంగా రెగ్యులర్ స్టడీ అవర్స్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.సుల్తానాబాద్ ఆసుపత్రి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన నిధులకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తాహసిల్దార్ బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎం.పీ.ఓ. సమ్మిరెడ్డి, ఆర్‌డబీ డీఈ రవి కిరణ్, ఏఈ గుణ శేఖర్ రెడ్డి, కేజీబీవి ఎస్.ఓ స్వప్న, ఏఈపిఆర్ ,బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# జాతర సందర్భంగా అవాంఛనీయ ఘటనలకు తావివ్వద్దు

## - రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

**సూర్య-గోదావరిఖని**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరగబోయే సమ్మక్క-సారలమ్మ జాతర సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశించారు. ఈ మేరకు శనివారం సాయంత్రం గోదావరి ఖని పట్టణ శివారు లోని పవిత్ర గోదావరి నది తీరాన మినీ మేడారంగా జరగబోయే సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను స్థానిక పోలీసు అధికారులతో కలిసి సీపీ పరిశీలించారు. జాతర పరిసరాలు, ప్రాంగణం అంతా ఆయన



కలియతిరిగారు. ముందుగా సీపీ అమ్మవార్ల గద్దెలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. జాతర ఏర్పాట్లపై అధికారులు అడిగి తెలుసుకున్నారు. జాతరకు వచ్చే భక్తుల భద్రత, రక్షణ చర్యలతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ఆయన పలు సలహాలు, సూచనలు చేశారు. జాతర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బారికేడ్లను పరిశీలించాలని, నూతనంగా ఏర్పాటు చేయడం ద్వారా మరో మారు వాటిని తనిఖీ చేయాలనీ సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటు, భక్తులు, ముఖ్యంగా మహిళల భద్రత, రక్షణ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీసుల సూచనలు ప్రతి ఒక్కరు పాటించాలని జాతర నిర్వాహకులను ఆదేశించారు. జాతర సందర్భంగా సమయంలో పోలీసులు నిర్ణయించిన స్థలాల్లో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేయాలని సూచించారు. సీపీ వెంట గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్.ప్రసాద్ రావు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎ.ఇంద్రాసేనా రెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్ ఉన్నారు.

# గ్రామాభివృద్ధిపై దృష్టి సారిద్దాం

## - అందరి సహకారం అవసరం - సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామభివృద్ధిపై దృష్టి సారిద్దాం...అందరి సహకారం అవసరమని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. శనివారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో మొట్టమొదటి గ్రామ సభ జరిగింది. స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రజల సహకారంతో పాటు స్థానిక అన్ని పార్టీల రాజకీయ నాయకులు కూడా అభివృద్ధిలో సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో కావలసిన సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు ఇతర సమస్యలపై తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డు సభ్యులు పబ్బ స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నశ్రీ మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్, ఏ.ఈ.ఓ గుడికందుల అరవింద్, జీపీఓ వెంకటేశ్వర్లు, ఎం.ఎల్.హెచ్.పీ కర్రవుల నవ్య, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్,ఫీల్డ్ అసిస్టెంట్ సందేవేన జ్యోతి కుమార్, ఏ.ఎన్.ఎం గడ్డం సునీత పాల్గొన్నారు.

# కార్తీక్ స్మరణార్థం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సర్పంచ్

**సూర్య ఎలిగేడు**



మండల కేంద్రంలో గత ఏడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శనివారం కోట శ్రీకాంత్ (కార్తీక్) స్మరణార్థంగా ఆయన స్నేహితులు క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌ను ఎలిగేడు గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, యువకుల స్మృతిని క్రీడల ద్వారా సజీవంగా నిలుపుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు యువతలో ఐక్యత, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ ముంజం నరేష్, చింతకుంట మనోహర్ రావు, వార్డు సభ్యులు మధు, కార్తీక్, నరేందర్, రాకేష్, తంగిళ్ల శ్రీధర్, సత్యం, సాయి పాల్గొన్నారు. అలాగే క్రీడాకారులు సుమన్, సంపత్‌తో పాటు ఆర్గనైజర్లు రాకేష్, శ్రీకాంత్, శేఖర్, ప్రదీప్, నరేష్, సురేష్, ప్రశాంత్, నంబయ్య, అజయ్, రహీం, ఓదెలు, రాజేశం, కార్తీక్ తదితరులు హాజరై టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.

# స్టేడియంలో వాకింగ్ ట్రాక్ మరమ్మత్తులు ప్రారంభం

## - జీఎం సుంకర మధుసూదన్ చొరవతో

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని రాణీ రుద్రమా దేవి స్టేడియంలో వాకింగ్ ట్రాక్ మరమ్మత్తుల పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జీఎం సుంకరి మధుసూదన్ స్టేడియంలో పర్యటించారు. ఈ క్రమంలో పలువురు వాకర్లు వాకింగ్ ట్రాక్ సరిగా లేదని తెలియచేసారు. దీనికి ఆయన వెంటనే స్పందించి మరమ్మత్తులు చేయించాలని సివిల్ డిజిఎం బి.రాజేంద్ర కుమార్‌ను సూచించారు. దీంతో మట్టి తరలించి ట్రాక్ మీద పోయించి మరమ్మత్తులు చేయించారు. ఈ పనులను సూపర్వైజర్‌లు బెల్లం శ్రీనివాస్, ఎండి.యాకుబ్ పాషాలు పర్యవేక్షిస్తున్నారు.

# ప్రభుత్వ విద్యార్థుల ధైర్యం, ఆత్మవిశ్వాసం అభినందనీయం

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

### - "టెడ్ ఎడ్ టాక్స్"లో ఆకట్టుకున్న ప్రభుత్వ విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

"టెడ్ ఎడ్ టాక్స్"లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కష్టతరమైన అంశాలను ఎంచుకొని అనర్గళంగా మాట్లాడారని, వారి ఆత్మవిశ్వాసం, ధైర్యం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. పాఠశాల విద్యా శాఖ, పారమిత విద్యా సంస్థల ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన టెడ్ ఎడ్ టాక్స్ ఆకట్టుకుంది. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 8 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య ఒప్పందంలో (మీఖ)లో భాగంగా పారమిత విద్యాసంస్థలు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అంతర్జాతీయ వేదికపై (టెడ్ ఎడ్ టాక్స్) మాటాడడానికి శిక్షణను ఇస్తున్నారు. ఇందులో భాగంగా శిక్షణ పొందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆసక్తికరమైన అంశాలపై వేదికపై ఆంగ్ల భాషలో అనర్గళంగా మాట్లాడి ఆకట్టుకున్నారు. జడ్పిహెచ్ఎస్, రుద్రా రం నుంచి 10వ తరగతి చదువుతున్న పి.ప్రణయ, కె.జి.బి.వి, కరీంనగర్ నుంచి 10వ తరగతి చదువుతున్న వి.ప్రణతి, జడ్పిహెచ్ఎస్, కొత్తపల్లి నుంచి 10వ తరగతి చదువుతున్న ఉమెరా అంజుమ్, టి.జి.యం.యస్ ఎలగందల్ నుంచి 10వ తరగతి చదువు తున్న డి. శ్రీజ, జడ్పిహెచ్ఎస్ వెన్నంపల్లి నుంచి 10వ తరగతి చదువుతున్న యం.సహజశ్రీ, జడ్పిహెచ్ఎస్ బొమ్మనపల్లి నుంచి 10వ తరగతి చదువుతున్న కె. సమన్విత, జడ్పిహెచ్ఎస్ నుస్తు లాపూర్ నుంచి 10వ తరగతి చదువుతున్న శారిఖా సనోబర్ కరీం, జడ్పి హెచ్ఎస్ వావిలాల నుంచి 9వ తరగతి చదువుతున్న యస్.జస్వంత్, పారమిత విద్యాసంస్థలో 9వ తరగతి చదువుతు న్న నిత్యశ్రీ, 8వ తరగతి చదువుతున్ననాగ క్రితిక తమ టెడ్ టాక్స్‌తో అందరినీ ఆకట్టుకున్నారు. జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రభుత్వ విద్యార్థులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి వారిని తీర్చిదిద్దడం జిల్లా యంత్రాంగం ముఖ్య ఉద్దేశమని అన్నారు. రానున్న రోజు ల్లో ఈ కార్యక్రమాలు మరిన్ని కొనసాగిస్తామని తెలిపారు. పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు మాట్లాడుతూ ఇప్పటి వరకు 22 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జాతీయ వేదికపై మాట్లాడారని, అమెరికా టెడ్ ప్రధాన కార్యాలయంతో ఆమోదం పొంది ప్రపంచ వ్యాప్తంగా వారి టాక్స్ ప్రచురితమయ్యాయని తెలిపారు. పారమిత టెడ్ క్లబ్ నుండి ఇప్పటి వరకు 150కి పైగా విద్యార్థులు మాట్లాడారని, పారమిత ప్రపంచ దేశాలలో ఒక అత్యుత్తమమైన టెడ్ క్లబ్‌గా నిలిచిందని అన్నారు. ప్రభుత్వ విద్యార్థులకు సేవ చేయడానికి అవకాశం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే, విద్య శాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.





# ఆధార్ కార్డు లేకున్నా గర్భిణీలకు పూర్తి వైద్యం

### - ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి. వీరారెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆధార్ కార్డు లేనందున గర్భిణీకి వైద్యం నిరాకరించారన్న వార్తలు పూర్తిగా అవాస్తవమని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (MCH/GGH) సూపరింటెండెంట్ డాక్టర్ జి. వీరారెడ్డి స్పష్టం చేశారు. 23 ఏళ్ల గర్భిణీ ఉబిడి రేఖకు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని ఏఎన్‌సీ పరీక్షలు, స్కానింగ్‌లు, అవసరమైన మందులు నిర్దిష్ట కాలవ్యవధిలోనే అందించామని తెలిపారు. ఉబిడి రేఖకు PHC మరియు MCH/GGHలో మొత్తం నాలుగు ANC పరీక్షలు, టీఫా స్కానింగ్ సహా గర్భిణీకి చేయాల్సిన అన్ని వైద్య పరీక్షలు నిర్వహించామని చెప్పారు. ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది ఆమెకు ఆరోగ్య సంరక్షణపై నిరంతరం అవగాహన కల్పించారని, ఆరోగ్య రికార్డులన్నీ భద్రపరిచామని తెలిపారు. ఆధార్ కార్డు ఉంటే తీసుకురమ్మని సూచించడమే తప్ప, కార్డు లేకపోతే వైద్యం చేయబోమని ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేశారు. గర్భిణీ ఉబిడి రేఖతో పాటు ఆమె గర్భంలోని శిశువు పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నారని, డెలివరీ అంచనా తేదీ 15 ఫిబ్రవరి 2026గా నిర్ణయించామని తెలిపారు. ఆమెను ప్రభుత్వ మాతా–శిశు సంరక్షణ కేంద్రంలోనే డెలివరీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ఆధార్ నంబర్, అటెండర్లు లేకుండా ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, రోగులకు కూడా ఎలాంటి వైద్య సేవలు నిరాకరించబోమని డా. వీరారెడ్డి స్పష్టం చేశారు. జనవరి 2026 నెలలోనే ఆధార్ కార్డు లేకుండా రెండు డెలివరీలు విజయవంతంగా నిర్వహించామని, జనవరి 2025 నుంచి డిసెంబర్ 2025 వరకు మొత్తం 71 మంది గర్భిణీలకు ఆధార్ లేకుండానే వైద్య సేవలు అందించామని వివరించారు. డెలివరీ సమయంలో ఆన్‌లైన్ పోర్టల్‌లో వివరాలు అప్‌లోడ్ చేయడానికి మాత్రమే ఆధార్ అవసరమని సిబ్బంది సూచించారని, దీనిని గర్భిణీ తప్పుగా అర్థం చేసుకున్నారని తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా ప్రచురించే వార్తల వల్ల పేద ప్రజల్లో భయాందోళనలు ఏర్పడతాయని, ఇలాంటి వార్తలను ఎవరూ నమ్మవద్దని ఆయన కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులు పేదల ఆరోగ్య సంరక్షణకే కట్టుబడి పనిచేస్తున్నాయని, ప్రతి గర్భిణీకి సమగ్ర వైద్యం అందించడమే తమ లక్ష్యమని డాక్టర్ వీరారెడ్డి వెల్లడించారు.

# అవయవ దానం... మరికొంత మందికి ప్రాణదానం

### - ఏసిపి వాసంశెట్టి మాధవి

**సూర్య, హుజురాబాద్**

అన్ని దానాల కన్నా అవయవ దానం గొప్పదని, ఆ దానంతో మరికొంత మందికి ప్రాణదానం చేసినట్లు అవుతుందని, అలాంటివారు ధన్యులు అని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని మామిండ్ల వాడలో నేత్రదానం చేసిన స్వర్గీయ ముషం జయలక్ష్మి సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ జన్మ ఎత్తడం సాధారణమని, కానీ ఆ జన్మకు సార్ధకత ఉన్నప్పుడే గొప్పతనం వస్తుందని అన్నారు. ప్రతి మనిషి తన జీవితంలో ఎన్నో పనులు చేస్తారని, కానీ తను మరణించిన తన పేరు గుర్తుండే విధంగా చేసే దానాలలో అవయవ దానాలు గొప్పవని అన్నారు. నేత్రదానం చేసిన జయలక్ష్మి కుటుంబ సభ్యులను ఆమె అభినందించారు. ఆమె చేసిన నేత్రదానం వల్ల ఇద్దరు అంధులకు చూపు లభిస్తుందని అన్నారు. ఆమె నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యుల ఔదార్యం గొప్పదని ప్రశంసించారు. అవయవ దానం కోసం కృషి చేస్తున్న సదాశాయ ఫౌండేషన్ కృషిని మెచ్చుకున్నారు. జగన్ కుటుంబ సభ్యులు సైతం పలువురు అవయవ దానం చేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. తన కుటుంబం సైతం అవయవ దానానికి ముందుకొస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జయలక్ష్మి భర్త జగన్, కుమారుడు కృష్ణ, ఇతర కుటుంబ సభ్యులను సన్మానించారు. కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు నరహరి, జాతీయ ప్రధాన కార్యదర్శి సిహెచ్ లింగమూర్తి, కుటుంబ సభ్యులు భర్త జగన్, కుమారుడు కృష్ణ, కుమార్తెలు స్వప్న, సంధ్య, కోడలు అనిత, ముషం వెంకటేశ్వర్లు, పద్మశాలి సంఘం నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.



## 57 డివిజన్లో కలిసికట్టుగా బిజెపి ఆశావాహుల ప్రచారం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగర పాలక సంస్థలోని 57 డివిజన్ (గణేష్ నగర్, దుబివాడ) లో భారతీయ జనతా పార్టీ టికెట్ ఆశిస్తున్న పార్టీ నేతలందరు శనివారం రోజున కలిసికట్టుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేతలు, డివిజన్ పార్టీ టికెట్ ఆశావాహులు మాట్లాడుత జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో 57వ డివిజన్ నుంచి పోటీ చేయాలనే ఆసక్తి ఎంతోమందికి ఉందని, పార్టీ టికెట్ ఆశావాహుల సంఖ్య డివిజన్లో అధికంగా ఉందన్నారు. టికెట్ కోసం తీవ్రమైన పోటీ ఉన్న, బిజెపిలో పనిచేసే తామంతా పార్టీ ఆదేశానుసారం, నిర్ణయం ప్రకారం నడుచుకుంటామన్నారు. టికెట్ కోసం కంటే బీజేపీ కోసం పనిచేసే కమిటెడ్ కార్యకర్తలు, నాయకులు ఇక్కడి డివిజన్లో ఉన్నారన్నారు. డివిజన్లో పార్టీ మరింత బలోపేతం చేయడానికి పనిచేస్తామని, ఆశావాహుల్లో టికెట్ ఎవరికిచ్చినా సమిష్టి కృషిచేసి పార్టీఅభ్యర్థిని గెలిపించుకుంటామని వారు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో కళ్లెం కవిత వాసుదేవ రెడ్డి, తనకు సాయి ప్రియ (సాయి కృష్ణ), కొలిపాక రమ్యశ్రీ శ్రీనివాస్, జంగాలపల్లి శ్యామల కుమార్ బొడ్ల ఆగమ్మ (శ్రీరాములు), కొత్తకొండ అరుణ్ కుమార్, సోమ మహేష్ దేవిశెట్టి నవీన్ కుమార్, పంకిర్ల రవీందర్, గుంటుక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సునీల్ రావు వెన్నుపోట్లకు కేరాఫ్ అడ్రస్?

### - సునీల్ రావుపై కాంగ్రెస్ నేత నందెల్లి ప్రకాష్ తీవ్ర విమర్శలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్‌లోని వెలిచాల ప్రజా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ నందెల్లి ప్రకాష్ మాజీ మేయర్ సునీల్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సునీల్ రావు వెన్నుపోట్లకు కేరాఫ్ అడ్రస్‌గా మారాడని, కొద్ది రోజుల్లోనే కేంద్రమంత్రి బండి సంజయ్‌కు కూడా వెన్నుపోటు పొడవడం తథ్యమని ఆరోపించారు. స్మార్ట్ సిటీ పనుల్లో భారీ అవినీతి జరిగిందని, ఆ కేసుల్లో సునీల్ రావు జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు. సొంత సామాజిక వర్గ నేతలైన చొక్కారావు, ఎమ్మెస్సార్ వినోద్ కుమార్‌లను రాజకీయంగా అనగదొక్కిన చరిత్ర ఆయనదేనని మండిపడ్డారు. రాజేందర్ రావుపై అనుచిత విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గండి గణేష్, వెలిచాల రాజేందర్ రావు యువ సేన జిల్లా అధ్యక్షుడు కాసారపు కిరణ్ కుమార్, కట్ట సంజయ్, కుతాడి సాయి, శనిగరపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కర్రె సాయిలు ఇటీవల మృతి చెందారు. శనివారం వారి కుటుంబాన్ని మూడవ వార్డు మెంబర్ కర్రె నాని యాదవ్ పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొలిపాక రజిత–శ్రీనివాస్, దూలం సురేష్, రాయణవేణి సమ్మయ్య, కర్రె శ్రీనివాస్, జంగ సంపత్, షాబొద్దీన్, గంధం బాలస్వామి, పూదరి హరీష్, కర్రే స్వామి, కర్రె మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఐ కరుణాకర్‌కు ఘన సన్మానం

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల ప్రతిష్టాత్మకమైన 'పోలీసు ప్రతిభా పురస్కారాన్ని' అందుకున్న హుజురాబాద్ టౌన్ సిఐటి. కరుణాకర్‌ను శనివారం అంబేద్కర్ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ప్రజలకు మరింత సేవలందిస్తూ మరిన్ని పతకాలు, ప్రశంసలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాడుగుల ఓదెలు, తొగరు బిక్షపతి, సంజీవ్, మొలుగూరి ప్రభాకర్, కాయిత రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత

**- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**- జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం - ప్రతిజ్ఞ చేసిన ఉద్యోగులు, సిబ్బంది**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత అని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు . లిమై ఇండియా .. మై ఓట్ అనే థీమ్‌లి తో 16వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శని వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల ఉద్యోగులు లిభారతదేశ పౌరులమయిన మేము, ప్రజా స్వామ్యంపై విశ్వాసంతో, మనదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతీ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని



ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము. అని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలో ఇటీవల గ్రామపంచాయతి ఎన్నికలు అందరి సహకారం తో ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఓటర్ నమోదు, ఎథికల్ ఓటింగ్ పై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తామని వివరించారు. 18 ఏండ్ల వయసు వచ్చిన వారు అందరూ ఓటు వేయవచ్చని, నిర్ణీత వయసు వచ్చిన వారు అన్ని ఎన్నికల్లో పోటి చేసే హక్కు ఉందని తెలిపారు. ఓటు హక్కు నమోదు అనేది నిరంతర ప్రక్రియ అని, దీనికి ఎంతో మంది అధికారులు సేవలు అందిస్తారని పేర్కొన్నారు.

**- సీనియర్, నూతన ఓటర్లకు సన్మానం**

ఎక్కువ సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ ఓటర్లు, నూతనంగా ఓటు హక్కు వచ్చిన యువ ఓటర్లను ఇంచార్జి కలెక్టర్, అదనపు కలెక్టర్ శాలువాతో సన్మానించారు. అలాగే నూతన ఎపిక్ కార్డులు అందజేసి, అభినందించారు. కార్యక్రమాల్లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, సీపీఓ శ్రీనివాసాచారి ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధురాలు కన్నుమూత

**- నర్సింగాపూర్‌లో విషాద ఛాయలు**

**సూర్య, వీణవంక**



వందేళ్ల వయసు దాటినా చెక్కుచెదరని సంకల్పంతో జీవించిన అరుదైన బామ్మ ఇకలేరు. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రాచర్ల లచ్చుమ్మ (106) శనివారం తుదిశ్వాస విడిచారు. ?గ్రామంలో అత్యంత పెద్ద వయసు కలిగిన వ్యక్తిగా లచ్చుమ్మ అందరికీ ఆదర్శంగా ఉండేవారు. 106 ఏళ్ల వయసులో కూడా ఆమె తన బాధ్యతను మరువలేదు. గత సర్పంచ్ ఎన్నికల్లో స్వయంగా వెళ్లి ఓటు వేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆమెకు ముగ్గురు కుమారులు, 14 మంది మనవలు, మనవరాళ్లు ఉన్నారు. లచ్చుమ్మ మృతితో నర్సింగాపూర్ గ్రామంలో విషాదం నెలకొంది. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# రూ.5.55 లక్షలతో విద్యుద్దీకరణ పనులకు శ్రీకారం

**సూర్య తిమ్మాపూర్**




తిమ్మాపూర్ మండలం ఎలఎండీ కాలనీలోని చేపలవాడ నుంచి సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కేంద్రం మీదుగా ఈనాడు చౌరస్తా వరకు విద్యుద్దీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేపలకాలనీ వద్ద ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ 47 స్తంభాలతో ప్రతిపాదిక మార్గాన్ని విద్యుద్దీకరించేందుకు ప్రభుత్వం 5.55 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు చెప్పారు. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులే కాకుండా గురుకుల ప్రతిభా కేంద్రం లో చదివే విద్యార్థుల సాయం సమయాల్లో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు వధి దీపాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజాబాట కార్యక్రమం కింద విద్యుత్ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో విద్యుద్దీకరణ పనులు చేపడుతున్నదని ఆయన చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఏడీఈ రాజు, అల్గునూరు ఏఈ వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మాజీ ఎంపీపీలు శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, మహాత్మానగర్ సర్పంచ్ పొన్నాల సంపత్, అల్గునూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కంది లక్ష్మినారాయణ రెడ్డి, జాప ప్రశాంత్ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, సింగం శ్రీనివాస్, టి.అరవింద్, ఐతం మహేష్, మామిడి అనిల్ కుమార్, అట్ల అనిల్ కుమార్, ఎల్లారెడ్డి, చిందం కిస్టయ్య, కంబాల లింగయ్య, పురంశెట్టి అనోహర్, కాతా కొమురయ్య, ముంజ శ్రీకాంత్, ముంజ రాములు, ఐతం మహేష్, కొమ్మ శ్రీనివాస్, మహేష్ యాదవ్, వీణెంక రవీందర్, సిల్లా రాములు , కుమార్, వినోద్,జంపయ్య, పోతుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. శనివారం వేములవాడ పట్టణంలోని పలు సంఘాల కమ్యూనిటీ హాల్ నిర్మాణం మంజూరు పత్రాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని అందజేశారు.వారు మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు.శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని,పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పట్టణంలో సుమారు 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని, ఇది గత 50 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని 28 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, అదనంగా మరిన్ని ప్రాంతాల్లో పనుల కోసం 4 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు. పర్యాటక అభివృద్ధి లక్ష్యంగా టూరిజం శాఖ ద్వారా గుడి చెరువులో బోటింగ్ సౌకర్యానికి 1 కోటి 40 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు. దసరా పండుగ సందర్భంగా జమ్మి చెట్టు వద్ద నడకకు ఇబ్బందులు లేకుండా 35 లక్షల రూపాయలతో పనులు చేపట్టినట్లు వివరించారు. వేములవాడ పట్టణంలో ముస్లిం సోదరులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న షాదీ ఖానా అసంపూర్తి భవన నిర్మాణానికి 80 లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించామని తెలిపారు. మురుగు నీరు గుడి చెరువులో,మూలవాగులో కలవకుండా నివారించేందుకు 10 కోట్ల రూపాయలతో ప్రత్యేక మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నా



యన్నారు. గంగమ్మ తల్లి దేవాలయానికి వెళ్లే మార్గంలో బ్రిడ్జి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గంగపుత్రులకు ఇచ్చిన హామీ మేరకు 80 లక్షల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని తెలిపారు.వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజలు విజ్ఞులు, చైతన్యవంతులు అని, జరుగుతున్న పరిణామాలను గమనించి తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గెలిచి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తేనే వేములవాడ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు.



# మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, - పట్టణంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు.**

**- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు.**

**సూర్య మెట్?పల్లి:-**

రాష్ట్రంలో మహిళలు కోటీశ్వరులు కావాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని. ఆదిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారని.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శనివారం మున్సిపల్ పరిధిలోని మహిళా స్వశక్తి సంఘాల సభ్యులకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల పంపిణి కార్యక్రమం నిర్వహించి మహిళా సంఘాలకు కోటి 22 లక్షల రూపాయల జంబో చెక్కులను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ , జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి అందజేశారు. పట్టణ మున్సిపల్ పరిధిలో వాటర్ డ్రైన్స్, సిసి రోడ్లు, సెంట్రల్ లైటింగ్, ఇంటర్నల్ సిసి రోడ్లు వంటి 18 కోట్ల 70 లక్షల నిధుల అంచనా పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ. జగిత్యాల నియోజకవర్గ కోరుట్ల, మెట్‌పల్లి మున్సిపల్స్ పరిధిలో మహిళా సోదరీమణులు, చెల్లెల్లు, మా అక్కలు, మా తల్లులు వడ్డీ రాయితీ కోరుట్ల పట్టణ మహిళా సంఘాలకు 2,00,62,348 మెట్‌పల్లి పట్టణ మహిళా సంఘాలకు 1,22,02,227రూపాయల జంబో చెక్కులను మా మహిళా సంఘ సోదరీమణులకు మేలు జరిగే కార్యక్రమం చేపట్టినట్లు కోరుట్ల మున్సిపల్‌కు సంబంధించిన సుమారు 18.70.మెట్‌పల్లి మున్సిపల్ కు సంబంధించిన సుమారు 18.70 కోట్ల విలువగల పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు.మహిళాల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర మహిళలకు ఇందిరా మహిళా శక్తి ద్వారా తెలంగాణ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంలో భాగంగా మహిళలను ఆర్థికంగా, వ్యాపార పరంగా అన్ని రకాలుగా ముందంజలో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన అమలు చేస్తున్న సందర్భంగా మొదటి సంతకం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకం ఉచిత బస్సు మహిళలు రాష్ట్రంలో ఎక్కడికి ప్రయాణించిన ఉచి తంగా ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.మహిళలు అన్నిరంగాల్లో ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. మహిళా సంఘాల ద్వారా రుణాలు పొంది వ్యాపారాలు ప్రారంభించాలని వాటిద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచిం చారు.మహిళలు రుణాలు తీసుకొని వివిధ రకాల వ్యాపారాలు చేసి మీరు ఆర్థికంగా ఎదిగి మీ కుటుంబం ఆర్థికంగా ఎదిగే విధంగా మీ పిల్లలు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా మహిళలు ముందుండాలని కోరారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ. మెట్‌పల్లి పట్టణ మహిళా సంఘాలకు 1,22,02,227 రూపాయల వడ్డీ లేని రుణాలు అందజేయడం జరిగిందని తెలిపారు.కోరుట్ల, మెట్?పల్లి మున్సిపల్స్ కు పలు అభివృద్ధి పనులకు నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు జిల్లాలో అనేక కార్యక్రమాలు చేస్తున్నారని అందువలన రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తుందని తెలిపారు. వడ్డీ లేని రుణాలు అందించినందుకు మహిళలు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళాభివృద్ధి కి తోడ్పడుతున్న రాష్ట్ర ముఖ్య మంత్రి కి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, కోరుట్ల, మెట్?పల్లి ఆర్డీవో లు జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్ మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, ఎంపిడివో, మహిళా సంఘం సభ్యులు, వివిధ స్థాయి ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు మరియు పాల్గొన్నారు.

# కీర్తిని పొందడానికి డబ్బులతో పనిలేదు

## - శివపురాణ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ భాస్కర శర్మ అభిభాషణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కీర్తిని పొందడానికి డబ్బుతో పనిలేదని, మనం చేసే పనులవల్లే కీర్తి లభిస్తుందని భాగవత సప్తాహ ప్రవచన కర్త, అభినవ శుక, భాగవత భాస్కర భిరుద్దాన్కితులు బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో భాగవత సప్తాహ ప్రవచన కర్త, అభినవ శుక, భాగవత భాస్కర, బిరుదాంకితులు బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మ శ్రీ శివ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం శుక్రవారం 5 వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ భాస్కరశ ర్మ మాట్లాడుతూ సత్ కర్మల ఫలితం, సాధనతోనే శక్తి పనిచేస్తుందన్నారు. మనిషిగా పుట్టినప్పుడు ఏం వెంట తీసుకురాలేదని, మరణం పొంది వెళ్ళేటప్పుడు ఏమి తీసుకుపోలేమని చెబుతూ మనం ఉన్నంతలో దాన, ధర్మాలు చేసి పేరు



సంపాధించుకోవాలని సూచించారు. కామాన్ని వ్యతిరికించిన అరుంధతి సృష్టిలో మంచి పేరు సంపాధించిందని నూతనంగా పెళ్ళైన దంపతులకు అరుంధతి నక్షత్రాన్ని చూపెడుతూ ఆమె పవిత్ర ధర్మాన్ని నేటి తరానికి వివరిస్తున్నారని భాస్కర శర్మ కొనియాడారు. శివ మహా పురాణంలోని, అనేక ఘట్టాలతో బాటు మరెన్నెన్నో చాలా మందికి తెలియని విషయాలను చాలా చక్కగా అర్థమయ్యేలా వివరించారు. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ మహా అన్న ప్రసాదం అందించారు. అన్న ప్రసాద సేవలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్,బట్టు రాజేందర్ సత్యసాయి సేవా సమితి సభ్యులు సేవలందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, జిల్లా ఉప వైద్య అధికారి డా.శ్రీనివాస్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం,న్యాయవాది గ్యానసూర్యం, పాంపట్టి రవీందర్,చంద్రకళ, శ్రీలత,గంగ, విజయవాని,ఉటూరి కళ్యాణి, రజిత, లక్ష్మి, కళ్యాణి, నరేందుల అమర్,ఊటురి భాస్కర్, ఊటూరి లక్ష్మీనరసింహారావు, ఊటూరి వేణుగోపాల్, కొత్తపెల్లి శ్రీనివాస్, ఊటూరి శ్రీనివాస్, ఊటురి ప్రసాద్, ఊటూరి మహేష్, ఊటూరి పుల్లయ్య, పాంపట్టి సులోచన, దేవరశెట్టి జనార్ధన్, నాగభూషణం, ఊటూరి హరీష్, భక్తులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించాలి.

### - గ్రామ సభలో సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి.

**సూర్య. ఇల్లంతకుంట.**



ప్రజా సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారిస్తామని, గ్రామాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి కోరారు. శనివారం మండలం లోని గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది.సభలో తోలుత గ్రామపంచాయతీ కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ పంచాయతీ ఆధాయాలను,వ్యయలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండీ నిధులు మంజూరి చేసినవి, గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ప్రొసీడింగ్స్ వచ్చినవి చదివి వినిపించి సభలో వివరించారు.గ్రామంలో చేపట్టబోయే పలు అభివృద్ధిపనులను చేపట్టేందుకు సభ ఆమోదం తెలిపింది. రానున్న వేసవి కాలంలో దృష్టిలోపెట్టుకుని తాగునీటికి సమస్య తలేత్తకుండా ముందు జాగ్రత్తగా నూతనంగా మోటార్,పైపులైను వేసేందుకు,ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీ,మహిళ భవనాలను నిర్మించుకునేందుకు నిధులు మంజూరు చేసిందని తెలిపారు.భవన నిర్మాణాలకు స్థలాలపై పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, మేజర్ గ్రామం అయినందున విశాలమైన స్థలాన్ని ఎంపిక చేయాలని సభ సూచించిశీది.అనంతరం ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలన్నీటిని విడతల వారిగా పరిష్కారం నోచుకుంటుందని, ప్రధానమైన సమస్య డ్రైనేజీ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు,ఆ పనిని త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు.గ్రామస్థుల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధిస్తుందన్నారు.ఎంపిఓ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను త్వరతగతిన నిర్మాణాలు పూర్తి చేసేలా చూడాలని, అర్హులైన వారందరికీ మరో విడతలో ఇళ్లను మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుందని తెలిపారు.ఈ సమావేశంలో సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాగుల శ్రీకాంత్,ఏఎంసి డైరెక్టర్ అయ్యన్నగారి సత్తవ్వ,ప్రధానోపాధ్యాయులు మేకల పావని,రాజశేఖర్ రెడ్డి,రెండవ ఏఎన్ఎం కవిత,అంగన్వాడీ టీచర్లు,విఓ లు, విఓఏ లు, ఆశా కార్యకర్తలు,వార్డు సభ్యులు,నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లిస్తేనే పోటీకి అర్హులు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, బలపరిచే వ్యక్తులు పన్నులు పూర్తిగా చెల్లించాలని కమిషనర్ మహమ్మద్ అయాజ్ సూచించారు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు పన్నులు పూర్తిగా చెల్లించాలని, అభ్యర్థిని బలపరిచే వ్యక్తులు సైతం పన్నులు పూర్తిగా చెల్లించి ఉండాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులు, బలపరిచే వ్యక్తులు ఇంటి పన్నులు, నల్ల పన్నులు, బలపరిచే వ్యక్తులకు సంబంధించిన షాపు ఉంటే ఆ షాపుకు సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ పూర్తి చెల్లించి నామినేషన్ వేయాలని, లేని పక్షంలో నామినేషన్ తిరస్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## నలంద ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

**సూర్య కోరుట్ల రూరల్**



పట్టణం కల్లూర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన నలంద ఇంటర్నేషనల్ స్కూల్ ను శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నలంద ఇంటర్నేషనల్ స్కూల్లో సి బి ఎస్ సి సిలబస్ తో నర్సరీ నుండి పదవ తరగతి వరకు డే అండ్ రెసిడెన్షియల్ ఏసీ క్యాంపస్ తో ఏర్పాటు చేశారని ఇట్టి సదా అవకాశాన్ని పట్టణ పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం నలంద ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం జువ్వాడి నర్సింగరావు ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు నలంద ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో ముందస్తు జాతీయ ఓటర్ దినోత్సవం వేడుకలు

**సూర్య జగిత్యాల అర్బన్**



శాతవాహన యూనివర్సిటీ కరీంనగర్ వారి ఆదేశాలనుసారం రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల, ఎన?స?స్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రామకృష్ణ ఎన్ ఎస్ వి విద్యా సంస్థల చైర్మన్ యాద రామకృష్ణ పాల్గొని భారత దేశంలో ప్రతి పౌరుడు, పౌరురాలు ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ పౌరులైన ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తమ ఓటు హక్కుని నిష్పక్షపాతంగా ఉపయోగించుకోవాలని ఎటువంటి ప్రలోభాలకు, ఒత్తిడిలకు లోను కాకూడదు అని విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రామకృష్ణ, ఎన్ ఎస్ వి కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ కే. రాజేందర్, కళాశాల ఎనసస్ ప్రోగ్రాం అధికారులు ఎండి అప్సర్, జె రాకేష్ అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## మహిళ భవనానికి స్థలం కేటాయించండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం ఆదివారం పేట గ్రామంలోని స్వశక్తి మహిళ సంఘాల సౌకర్యార్థం వివో మహిళా సంఘాలకు నూతన భవనం కోసం స్థలాన్ని కేటాయించాలని రామగిరి తహసీల్దార్ పార్నంది సుమన్ కు సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల సునీత, శ్రీశైలం, వార్డు సభ్యులు మైదం వెంకటేష్, నమసని శైలేజ కుమార్, చెవుల సౌజన్య, వినోద్, గొడిశాల భూలక్ష్మి, భోంధ్యాలు, గొడిశాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు మేలు చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

### - జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు, విబిజీ--రాంజీ జిల్లా కో--కన్వీనర్ రంగు భాస్కర్

**సూర్య తిమ్మాపూర్**



పేద ప్రజలకు మేలు చేయడమే ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కరీంనగర్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు, విబిజీ--రాంజీ జిల్లా కో--కన్వీనర్ రంగు భాస్కర్ అన్నారు. శనివారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలో తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి అధ్యక్షతన నిర్వహించిన విబిజీ--రాంజీ కార్యక్రమ కార్యశాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ఉన్న లోటుపాట్లను సరిదిద్దుతూ మోదీ ప్రభుత్వం చట్టసవరణలు చేసి 100 రోజుల పనిని 125 రోజులకు పెంచిందని, కూలీలకు సమయానికి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుందని తెలిపారు. రోజువారీ కూలీలకు న్యాయం చేసే ఈ పథకంపై తప్పుడు ప్రచారం చేయవద్దని, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని బీజేపీ కార్యకర్తలకు సూచించారు. మహాత్మా గాంధీ పేరుతో రాజకీయాలు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డీటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులుగా వేణుమాధవ్, సంపత్

**సూర్య జమ్మికుంట**



మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ జమ్మికుంటలో డెమొక్రటిక్ ఫీచర్స్ ఫెడరేషన్ కౌన్సిల్ సమావేశమలో మండల శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నిక కు పరిశీలకులుగా రాష్ట్ర కాన్సిలర్ ఎం సదానందం ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి ఏబూషి శ్రీనివాస్ లు వ్యవహరించారు మండల శాఖ అధ్యక్షులుగా బి వేణుమాధవ్ ఉపాధ్యక్షులుగా జె. వేణుగోపాల్ , ఎస్. రాగిణి, వి. రాజేందర్, కే. ప్రకాష్ గార్లు ప్రధాన కార్యదర్శిగా కే సంపత్ కార్యదర్శులుగా టి. హరీష్ కుమార్, ఎల్. సంపత్, డి. రవి, ఎన్. అశోక్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఆవాల నరహరి, ఎం. సదానందం, పి. రాజయ్య, ఎం. శ్రీనివాస్, పి. మనోజ, పి. రాజు, బి. వెంకటేశ్వర్లు ఆడిట్ కమిటీ కన్వీనర్?గా బి. దేవేందర్ సభ్యులుగా బి. సమ్మయ్య, కే. పద్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ రిటైర్మెంట్ అయినా ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వకపోవడం డిఏ బకాయిలు కూడా 30 విడుదలలో ఇవ్వడం అమానుషమైన చర్య అని వెంటనే పెన్షనర్స్?కి రావాల్సిన బెనిఫిట్స్ అన్నీ వెంటనే ఇవ్వాలని అలాగే ఉద్యోగులకు రావాల్సిన పీఆర్సీ ప్రకటించి పెండింగ్లో ఉన్న డీఏలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## పీహెచ్‌సీని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

**సూర్య, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, పీఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియాతో కలిసి శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్, అవుట్ పేషెంట్ రిజిస్టర్, ఎన్సీడీ రిజిస్టర్, ఫార్మసీ స్టోర్స్?తో పాటు పిల్లల వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే ఐఎల్ఆర్?ను పరిశీలించి, రోజువారీ ఉష్ణోగ్రత రికార్డుల నమోదు సక్రమంగా ఉందా లేదా అనేది పరిశీలించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇన్?పేషెంట్ వార్డును పరిశీలించి, అక్కడ చికిత్స పొందుతున్న గర్భవతి మహిళ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమె ఎంసీపీ కార్డును పరిశీలించి వైద్య సలహాలు అందించారు. అలాగే చికిత్స కోసం వచ్చిన అవుట్ పేషంట్లను పలకరిస్తూ, వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు.పీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్యను పెంచాలని, గర్భవతుల చెకప్?లను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. అభా కార్డుల క్రియేషన్ సంఖ్యను పెంచాలని, 13 సంవత్సరాలు పైబడిన మహిళలకు ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో స్క్రీనింగ్ చేసిన వారందరికీ 100 శాతం రీస్క్రీనింగ్ పూర్తి చేసి ఫాలోఅప్ చేయాలని ఆదేశించారు. ప్రసూతి గది పరిశుభ్రతను ప్రత్యేకంగా పరిశీలించి, శుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని వైద్య సిబ్బందికి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పీఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా, తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రసిల్లా తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు అండగా ఉంటా.!

**- గిరిజన,ఎస్సీ సంక్షేమం కోసం కృషి చేస్తా - జగిత్యాల పరిణామాలను అధిష్టానవర్గం పరిశీలిస్తుంది**

**- జీవన్ రెడ్డి సూచించిన హామీలను అమలు చేస్తా - కార్యకర్తల సమావేశంలో.రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య, రాయికల్**

కిందిస్థాయి కార్యకర్త నుండి వచ్చా తనకు కార్యకర్తల కష్టం విలువ తెలుసని,ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గిరిజన,ఎస్సీ సంక్షేమం కోసం కృషి చేస్తానని, వసతి గృహలకు నిధులు కేటాయిస్తానని,గత ప్రభుత్వం కమిషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని అన్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని పరిస్థితి నుండి ప్రజాపాలనలు ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందుతున్నాయన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే కలిసే పరిస్థితి లేకుండే అని ప్రజా పాలల్లో కార్యకర్త కూడా ముఖ్యమంత్రిని కలిసే వెసులుబాటు కల్పించిందన్నారు. మహాలక్ష్మి పథకం అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందని తెలిపారు. జీవన్ రెడ్డి సూచించిన మాదికుంట అభివృద్ధి, జగన్నాథ్ పూర్ వంతెనకు శంకుస్థాపన, ప్రభుత్వ ఆసుపత్రి స్థలం అన్యక్రాంతం కాకుండా ఏర్పాటు, ఫైర్ స్టేషన్ మంజూరు వంటి హామీలను అమలు చేద్దాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జగిత్యాల పరిణామాలను గ్రహిస్తుందని, సీనియర్ కార్యకర్తలకు వెన్నంటి ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు మున్సిపల్ ఎన్నికల్లో సీట్లు ఇచ్చేందుకు పార్టీ అధిష్టాన వర్గం ఖచ్చితమైన వైఖరీతో ఉంద



న్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి చొరవతోనే తాను మంత్రి అయ్యాయని కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అందుకు తానే నిదర్శనమన్నారు.చివరిదాక మంత్రి వర్గంలో తన పేరు లేదని చివరి నిమిషంలో తాను పడ్డ కష్టాన్ని గ్రహించి పార్టీ పెద్దలు తనకు మంత్రి పదవి కట్టబెట్టారని తెలిపారు.కార్యకర్తలు అధైర్యపడవద్దని మనకు మంచి రోజులు వస్తాయని చెప్పారు.పార్టీ కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి మున్సిపల్ ఫీఠంపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసేదాక పని చేయాలన్నారు. రాయికల్ మాదిగ కుంట అభివృద్ధికి కృషి చేస్తనని హామి ఇచ్చారు.జీవన్ రెడ్డి విజ్ఞప్తితో జగన్నాథ్ పూర్ బోర్నపల్లి బ్రిడ్జి మంజూరుకు తను మొదటి సంతకం చేసానన్నారు.

### కార్యకర్తల శ్రమ ఫలితంతోనే ప్రభుత్వం ఏర్పడింది.

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

జెండా మోసిన కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రభుత్వం అండగా నిలవాలని కార్యకర్తల శ్రమ ఫలితంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. కొంతమంది అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పనిచేస్తున్నానని అనడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం అన్ని నియోజకవర్గ, మున్సిపాలిటీల అభివృద్ధికి యూనివర్సల్ గా పథకాలను నిధులు కేటాయిస్తుందన్నారు.అభివృద్ధి అంటే నిరుపయోగంగా ఉన్న రాయికల్ ,జగిత్యాల్, బీర్పూర్ ఫిల్టర్ బెడ్ కు ఒక్కొక్క దానికి ఐదు కోట్లు చొప్పున 15 కోట్లు నిధులు, సిసి రోడ్లకు 10 కోట్లు, జగన్నాథ్ పూర్ బ్రిడ్జికి 17 కోట్లు, ధర్మపురి గోదావరి పరివాహ ప్రాంతానికి శుద్ధికి 25 కోట్లు, మాదిగ కుంట శుద్ధికి 6 కోట్లు, గతం లో బోర్నపల్లి బ్రిడ్జికి 70 కోట్లు నిధులు తీసుకురావడం అభివృద్ధి అంటారన్నారు. విద్య ప్రాధాన్యమిస్తూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లు రాష్ట్రవ్యాప్తంగా 100 అనుమతి ఇచ్చారని మనకు కూడా వచ్చిందన్నారు. ఏ సి డి నిధులతో తాను రాయికల్ పట్టణంలో నీటి కొరత ఉన్న సుమారు 6 వార్డులకు నీరు అందించేందుకు కృషి చేశానన్నారు. మాయకుంట శుద్ధి చేసేందుకు అంచనా విలువలు చేపట్టానని తెలిపారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు గాజెంగి నందయ్య,పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మాజీ జెడ్పటిసి గోపి మాధవి రాజరెడ్డి, మాజీ కౌన్సిలర్ మ్యా కల అనురాధ, మహిళ అధ్యక్షురాలు మమత,గుర్రం మహేందర్ గౌడ్,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మాలవత్ ప్రసాద్, ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,పట్టణ అధ్యక్షులు నాగరాజు,నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,కడకుంట్ల నరేష్,షాకీర్,మున్ను,రాకేష్,కొత్తపెల్లి గోపాల్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వి.బి.జి. రామ్ జీ' చట్టాన్ని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్.

**- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి.**

**సూర్యరామడుగు04.**

ఉపాధి హామీ పథకంలో విప్లవాత్మక మార్పులు తెస్తూ కూలీల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'వికసిత భారత్ గ్యారెంటీ (ఎదీ+) రామ్ జీ - 2025' చట్టాన్ని కేవలం అందులో 'రామ్' అనే పేరున్నందుకే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం ఆ పార్టీ దివాళాకోరుతనానికి నిదర్శనమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మండిపడ్డారు. రామడుగు మండల కేంద్రంలో బీజేపీ వికసిత భారత్ మండల కన్వీనర్ సంటి జితేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి కార్యశాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఏ మంచి పని చేపట్టినా అడ్డుపడటమే కాంగ్రెస్ అలవాటుగా మార్చుకుందని కృష్ణారెడ్డి విమర్శించారు. రాఫెల్ యుద్ధ విమానాలు, ఆర్టికల్ 370 రద్దు, రామమందిర నిర్మాణం, స్వచ్ఛ భారత్, వందే భారత్ రైళ్లు, నూతన న్యాయ సంహిత వంటి చారిత్రాత్మక నిర్ణయాలను వ్యతిరేకించిన కాంగ్రెస్?ను దేశ ప్రజలు ఇప్పటికే తిరస్కరించారని, కేవలం మూడు రాష్ట్రాలకే



పరిమితం చేసినా ఆ పార్టీ తీరు మారలేదని ఎద్దేవా చేశారు. కూలీలకు ఏటా 125 రోజుల పని కల్పించే చట్టబద్ధమైన గ్యారెంటీ, పనిచేసిన 15 రోజుల్లోపే నేరుగా ఖాతాల్లోకి వేతనాల జమ, దేశవ్యాప్తంగా ఉపాధి హామీ బడ్జెట్?ను రూ. 86 వేల కోట్ల నుంచి రూ. 1.50 లక్షల కోట్లకు పెంచడం జరిగిందని తెలంగాణకు అదనంగా రూ. 346 కోట్ల నిధులను కేటాయించి ఉపాధి కూలీలకు కేంద్రం అండగా నిలబడిందని ఆయన పేర్కొన్నారు. డిజిటల్ హాజరు ద్వారా అవినీతికి తావులేకుండా అర్హులైన కూలీలకు సరైన వేతనం అందుతుందని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2004 నుంచి 2014 వరకు కేవలం 1,89 వేల కోట్ల రూపాయలు ఉపాధి పనికి కేటాయిస్తే నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం 2014 నుంచి 2024 వరకు 8 లక్షల కోట్ల రూపాయలు కేటాయించిందని ఈ విషయాలన్నీ వివరిస్తూ ఉపాధి హామీ చట్టంపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని బీజేపీ కార్యకర్తలు గ్రామగ్రామాన తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధికి, భూగర్భ జలాల పెంపునకు, మౌలిక వసతుల కల్పనకు ఈ చట్టం ఎంతో దోహదపడుతుందని వివరించారు. కూలీల కడుపు కొట్టేలా వ్యవహరిస్తున్న కాంగ్రెస్?కు రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేష్, మండల ఉపాధ్యక్షులు కాడే నర్సింగమ్, కళ్లెం శివ, వెంకట్రావుపల్లి ఉప సర్పంచ్ బద్ధం లక్ష్మారెడ్డి, వికసిత భారత్ మండల కో-కన్వీనర్ బండారి శ్రీనివాస్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవల్లి రామ్, లక్ష్మణ్, అధికార ప్రతినిధి వంచ మనోజ్, సీనియర్ నాయకులు జిట్టవేని అంజిబాబు, శెవెళ్ల అక్షయ్, దయ్యాల వీరమల్లు, పురంశెట్టి మల్లేశం, గోపు అనంత రెడ్డి, కుమ్మరి అనిల్, బీర్ల అనిల్ మరియు బూత్ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండిలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన.

## ఆయుష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో..

**సూర్య రామడుగు**

రామడుగు మండలం గుండి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం జరిగిన ఉచిత వైద్య శిబిరనికి విశేష స్పందన లభించింది.ఆయుష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 150 మందికి ఉచిత షుగర్ బీపీ పరీక్షలు చేసి మందులు ఉచింతగా అందచేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మడి మల్లేశం ఉప సర్పంచ్ సయ్యద్ ఫిరోజ్ కార్యదర్శి సార్ల శ్రీనివాస్ హాస్పిటల్ వైద్యులు డా.సమీర్ ఎండీ హాస్పిటల్ మేనేజ్మెంట్ ఎడవెల్లి అనిల్ కుమార్,శ్రీనివాస్,ప్రసాద్ మరియు మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ వార్డ్ మెంబర్లు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## దత్తత గ్రామంలో వైద్య విద్యార్థుల సర్వే

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలో రామగుండం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రభుత్వ వైద్య కళాశాల మూడవ సంవత్సరం వైద్య విద్యార్థులు దత్తత గ్రామాన్ని సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేందర్ ఆదేశానుసారం కుటుంబ దత్తత కార్యక్రమాన్ని కమాన్ పూర్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించారు. ఆయా వైద్య విద్యార్థులు దత్తత తీసుకున్న కుటుంబాలను సందర్శించి వారి యొక్క ఆరోగ్య సమాచారం మరియు కుటుంబ ఆర్థిక కాలాలు గుణంగా వచ్చే ఆరోగ్య సమస్యల గురించి వివరించి ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. స్థితిగతులను అడిగి తెలుసుకుని సమాచారాన్ని సేకరించారు. అలాగే తమ ఇండ్ల వద్ద ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని పరిశుభ్రతగా ఉండాలని పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా అందించే వివిధ రకాల ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. సర్వే కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రవి సింగ్, వైద్య కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ ఇన్చార్జి డాక్టర్ అఖిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేష్ ,పి.రవీందర్ , టి.నాగరాజు, డాక్టర్ సల్మా, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-2 ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సింగరేణి సంస్థ అన్ని ఏరియాల నుంచి ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసి సన్మానిస్తుంది. దీనిలో భాగంగా ఆర్జీ-2 ఏరియా నుంచి ఒకరు ఉత్తమ సింగరేణియన్ మరియు ఉత్తమ అధికారి ఎంపికయ్యారు. అర్జీ-2 ఏరియా డా.ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియం నందు నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య చేతుల మీదుగా ఏరియాలో గనుల వారిగా ఎంపిక చేసిన ఉత్తమ ఉద్యోగులను సన్మానించడం జరుగుతుందని పర్సనల్ డిజిఎం అరవింద్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తమ ఉద్యోగులు గా వెంకటేష్ గౌడ్(ఫిట్టర్-వకిల్ పల్లి మైన్), మేడ తిరుపతి రెడ్డి( ఇపి ఆపరేటర్-ఓసీపీ-3), నీలం కొమురయ్య( కన్వేయర్ ఆపరేటర్- సిహెచ్ పి ఓసీపీ-3), వేగోళపు నవీన్ కుమార్ (కోల్ కట్టర్-వకీల్ పల్లి మైన్), తిప్పరపు రామ్ మోహన్ (ఇపి ఆపరేటర్-ఓసీపీ-3), ఉత్తమ సూపర్వైజర్ గా బుద్దార్థి బాపు (సీనియర్ మైనింగ్ సర్దార్-వకీల్ పల్లి), ఉత్తమ అధికారి గా మనోజ్ కుమార్(అడిషనల్ మేనేజర్-ఓసిపి--3), ఉత్తమ సింగరేణియన్ పి.మల్లారెడ్డి(హెడ్ ఓవర్ మెన్, ఓసిపి --3) లు ఎన్నికైనట్లు తెలిపారు. అదే విధంగా ఉత్తమ సింగరేనీయన్ మరియు ఉత్తమ అధికారి కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు జరిగే ప్రధాన వేడుకలలో సంస్థ సిడఎండి చేతుల మీదుగా బహుమతులను అందుకోవడం జరుగుతుందని తెలిపారు.

## మా సర్ ను మాగ్రామపాఠశాల లోనే ఉండాలి

**- తండా వాసుల గుండెల్లో నిలిచిన ప్రభుత్వం ఉపాధ్యాయుడు**

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల పరిధిలోని దేవుని తండా ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు సురేష్ ను బదిలీ చేయవద్దని కోరుతూ, తండా సర్పంచ్ భూక్యా మోహన్ గ్రామ పాలకవర్గ సభ్యులు శనివారం చందుర్తి మండల విద్యాధికారి వినయ్ కుమార్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ భూక్యా మోహన్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుడు సురేష్ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన బోధనా పద్ధతుల వల్ల విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడ్డాయని, ఇలాంటి నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుడిని మధ్యలో బదిలీ చేస్తే విద్యార్థుల చదువు కుంటుపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.తమ పాఠశాలకు ఉపాధ్యాయుడి సేవలు ఇంకా అవసరమని, గ్రామస్థుల విద్యార్థుల తల్లిదండ్రుల అభీష్టం మేరకు ఆయన బదిలీని వెంటనే రద్దు చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన విద్యాధికారి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నునావత్ బిక్య, బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు భూక్యా గబ్బర్ సింగ్,అజ్మీరా రాజు, భూక్యా లక్ష్మన్, బానోత్ తేజ,గుగులోత్ రాములు, గుగులోత్ శేఖర్ పాలకవర్గ సిబ్బంది, పాఠశాల కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# రైతులకు యాసంగి పంటకు చివరి మడి వరకు నీరందిస్తాం

## - అన్నదాతలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**

చొప్పదండి నియోజకవర్గంలో చివరి మడి వరకు సాగునీరు అందించి రైతుల పంటలు కాపాడుకుంటా రైతులు కోరకముందే, వారి అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని నారాయణపూర్ రిజర్వాయర్ కు ముందస్తుగా నీటిని విడుదల చేయించామని చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో పంటలు ఎండిపోకుండా సాగునీరు విడుదల చేయాలని కోరుతూ ధర్నాలు, రాస్తారోకోలు చేస్తే అర్ధరాత్రి అక్రమ అరెస్టులు చేశారు, అక్రమ కేసులు పెట్టారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. చొప్పదండి నియోజకవర్గం లోని రైతులకు ఏ కష్టం రాకుండా కడుపులో పెట్టి కాపాడుకుంటామని పేర్కొన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నియోజకవర్గం లో చివరి మడి వరకు సాగునీరు అందించి పంటలు ఎండిపోకుండా కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. రైతులు కోరకముందే వారి అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని జనవరి మాసంలోనే సాగు నీటిని విడుదల చేయించినట్లు



తెలిపారు. గత బి ఆర్ ఎస్ పాలనలో పంటలకు నీళ్లు అందించాలని ధర్నాలు, రాస్తారోకాలు చేస్తే అక్రమ కేసులు పెట్టి, అర్ధరాత్రి అరెస్టులు చేశారని గుర్తు చేశారు. రైతులకు నీళ్లు ఇవ్వకుండా అరిగోస పెట్టారని గుర్తు చేశారు. మార్చి నెల కంటే ముందు నీళ్లు విడుదల చేసిన పరిస్థితి ఆనాడు లేదని ఎద్దేవా చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రెండేళ్లలో జనవరి మాసంలోనే ముందస్తుగా సాగునీటిని విడుదల చేయించినట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గాన్ని వాటర్ హబ్ గా మార్చుతామని స్పష్టం చేశారు. నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితులను అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు. ఇప్పటికే రూ.23.50 కోట్లు మంజూరు చేయించి నట్లు. రానున్న రోజుల్లో 20 కోట్లు మంజూరు చేయించనున్నట్లు తెలిపారు. సంబంధిత భూసేకరణ పనులను వేగవంతం చేయించి నిర్వాసితులకు పరిహారం అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తాను కోరగానే ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నారాయణపూర్ రిజర్వాయర్కు వారి జలాలను విడుదల చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, సర్పంచ్లు సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, సర్పంచ్లు దీకొండ బాబ లక్ష్మి మధు, ఎడవెల్లి శశిధర్ రెడ్డి, వేముల భాస్కర్, పడాల రాజన్న, రేండ్ల శ్రీనివాస్,బారరాజు ప్రభాకర్ రెడ్డి, బాస వేణి శ్రీనివాస్, బిర్ల ఆనంద్, తిరుపతి, నాయకులు దుబ్బాసి బుచ్చయ్య,సాగి అజయ్ రావు, బుర్గు గంగన్న రోమాల రమేష్ మరియు రైతులు పాల్గొన్నారు.



# హిమ్మత్‌నగర్ పాఠశాలలో రంగురంగుల ముగ్గుల పోటీలు

**- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, మహిళలు**

**సూర్య, వీణవంక**

రిపబ్లిక్ డే వేడుకలను పురస్కరించుకుని శనివారం వీణవంక మండలం హిమ్మత్‌నగర్ ఎంపియుపిఎస్ పాఠశాల



ఆవరణలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. గ్రామీణ సంస్కృతి ప్రతిబింబించేలా వేసిన ముగ్గులు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్, ఉప సర్పంచ్ మేక శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారితో పాటు వార్డు సభ్యులు సిలివేరు స్వప్న, బొప్పల నవ్య, దాసరి రమేష్, మ్యాక వెంకన్న, మ్యాక శ్రీనివాస్, మాజీ ప్రజాప్రతినిధులు రాజవీరు, గెల్లు రమేష్, కర్ణాకంటి భాస్కర్ తదితరులు హాజరై పోటీలను తిలకించారు. గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పోటీలో పాల్గొన్న వారి ప్రతిభను గుర్తించి విజేతలను ఎంపిక చేయడానికి జడ్పీహెచ్ఎస్ పోతిరెడ్డిపల్లి ప్రధానోపాధ్యాయులు ఆర్. నివేదిత, డి.తిరుమల జడ్జిలుగా వ్యవహరించారు. ముగ్గుల నాణ్యత, సృజనాత్మకత ఆధారంగా వారు విజేతలను ప్రకటించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణు, రవళి, రజిత, అంగన్‌వాడీ టీచర్లు లావణ్య, స్వరూప, పాఠశాల సిబ్బంది రాధమ్మ, సమ్మక్క విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంతటి ఘనంగా విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికీ ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మంత్రి అడ్లూరిని కలసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య మెట్‌పల్లి**

పట్టణంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వచ్చిన తెలంగాణ



రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కాంగ్రెస్ నాయకులు ఎండి సోహెల్, ఎండి తలహాలు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింహారావు లతో కలిసి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న మంత్రి లక్ష్మణ్ కుమార్ అని సోహైల్, తలహ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నేత షేక్ మహమ్మద్, మసూల ప్రవీణ్ చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వీణవంకలో ఉత్సాహంగా 'సీఎం కప్' క్రీడలు

**- 27న క్లస్టర్ స్థాయి పోటీలు**

**సూర్య, వీణవంక**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'సీఎం కప్' క్రీడా పోటీలకు వీణవంక మండలంలో సర్వం సిద్ధమైంది. ఈ నెల 27న వీణవంక, చల్లూరు క్లస్టర్ల పరిధిలో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 27న (క్లస్టర్ స్థాయి), జనవరి 28న (మండల స్థాయి) వీణవంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగునని, కేవలం సిఎం కప్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులకు మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. కబడ్డీ 'ఓపెన్' విభాగంలో జరుగుతుందని, (వయోపరిమితి లేదు), ఖో-ఖో, వాలీబాల్ 18 ఏళ్ల లోపు బాలబాలికలకు మాత్రమే ప్రవేశం ఉంటుందని అన్నారు. 27న క్లస్టర్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి, 28న జరిగే మండల స్థాయి పోటీల్లో ఆడేందుకు అవకాశం కల్పిస్తారని అన్నారు. ఈ క్రీడలకు కన్వీనర్‌గా ఎంపీడీవో శ్రీధర్, కో-కన్వీనర్‌గా ఎంఈఓ శోభారాణి, ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారని, క్రీడాకారులు ఇతర సమాచారం లేదా సందేహాల కోసం పోతన శ్రీనివాస్ (ఫోన్:9346120205)ని సంప్రదించవచ్చని తెలిపారు.

# యంఎస్సిసిల యూనియన్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ అధికారి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాలో సెర్ప్ ద్వారా అమలు చేస్తున్న వేగవంతం చేయాలనీ, అన్ని రంగాల్లో జిల్లా ను ప్రథమ స్థానంలో ఉంచాలని జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ అధికారి యం.రఘువరణ్ అన్నారు. శనివారం జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా సెర్ప్ యంఎస్సిసి యూనియన్ క్యాలెండర్ డైరీలను జిల్లా సెర్ప్ ఏ.పి.డి.పి.సునీతతో కలిసి ఆవిష్కరణ చేయడం జరిగింది. జిల్లా యంఎస్సిసిల యూనియన్ అధ్యక్షురాలు బి. మరియా, ప్రధాన కార్యదర్శి కే. పుష్పలత, కోశాధికారి డి. గంగామణి,ఉపాధ్యక్షురాలు డి.రాజశ్రీ, సహాయ కార్యదర్శి యు.సుజాత జిల్లా డిపియంలు నారాయణ, నాగేశ్వర్ రావు, స్త్రీనిధి ఆర్.యం. రాం నారాయణ, యూనియన్ నాయకురాళ్లు, జిల్లా ఎపియంలు యూనియన్ నాయకులు ఏ. శ్రీనివాస్, వి. గంగాధర్, కే.త్రివేణి, డి. విమోచన, సి. సి.యూనియన్ నాయకులు ఎస్. రత్నాకర్, కే. సత్యం, పి. గంగారాం,రవి ఏ.పద్మ, రమేష్ పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలికల దినోత్సవ వేడుకలు

**సూర్య, రాయికల్**

మండలం లోని ఉప్పు మడుగు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు బాలికల హక్కులు, బాలికల సంరక్షణా, బాల్య వివాహాలు మొదలగు విషయాలపై అవగాహన కల్పించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సురేష్,మహిళా సాధికారిత సభ్యులు స్వప్న, స్పెషల్ ఆఫీసర్ శోభారాణి,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని జగిత్యాల జిల్లా కేంద్రం లోని కస్తూర్బా




గురుకుల పాఠశాలలో, భవానీనగర్ సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలలో, కేజీబివి రాయికల్, కేజీబివి కథలాపూర్లలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ బాలికలు సమాజంలో అందరితో సమానంగా ఉండాలి అని అన్నారు. బాలికలు తమ శక్తి తమకు తెలియదు అని తమ శక్తి ని తెలుసుకుని ముందడుగు వేయాలన్నారు. జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణిచ్చాలన్నారు, విద్యా అనేది దానికి బలాన్ని చేకూరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నాటక పాటల నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. బాలికలపై అగైత్యాలపై చిత్ర లేఖన పాటల ద్వారా తెలియజేశారు. బాలికల అభివృద్ధి కొరకు భేటీ బచావో పడావో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బాలల రక్షణ అధికారి హరీశ్, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ కొండయ్య, పీవో సురేష్ జెండర్ స్పెషలిస్ట్‌లు స్వప్న, గౌతమి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అదనపు డీఆర్‌డీఓ ప్రవీణ్ కుమార్ సమీక్ష సమావేశం

**- ఎలిగేడు మండలంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం**

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలం లోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం



ఉపాధి హామీ పథకం అమ లుపై అదనపు డీఆర్‌డీఓ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈ మేరకు రివ్యూ నిర్వహించారు.రివ్యూ సమావేశంలో లేబర్, నర్సరీల నిర్వహణ, 30 శాతం కంటే తక్కువ పురోగతి ఉన్న (బిలో 30%) పనులు, అలాగే పనుల అమలుపై అధికారులకు వివరించారు. ప్రతి గ్రామంలో కనీసం 100 మంది కూలీలను పనులకు సమీకరించాలని, నర్సరీలను నిరంతరం నిర్వహణలో ఉంచాలని ఆదేశించారు.అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో బిలో 30 శాతం పనులను పూర్తిచేయాలని, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మంజూరు పొందిన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన పనులను కూడా తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ భాస్కర రావు, ఎంపీఓ అనిల్ కుమార్, ఏపీఓ సదానందం పాల్గొన్నారు.

# ఉప సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా హరి కిషన్

**సూర్య జూలపల్లి**



ఉప సర్పంచుల సంఘం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా కోరుకంటి హరి కిషన్‌ను నియమిస్తూ రాష్ట అధ్యక్షులు లావుడ్య రాములు నాయక్ శనివారం నియమక ఉత్తర్వులు ఇచ్చారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మండలంలోని బాలరాజుపల్లె ఉప సర్పంచ్‌గా ఎన్నికైన కోరుకంటి హరికిషన్‌కు జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరికిషన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపారు. మండల, జిల్లా స్థాయిలలో ఉప సర్పంచుల సమస్యల పరిష్కారం, హక్కుల రక్షణ కోసం కృషి చేస్తానన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించడం వాహనదారుల సామాజిక బాధ్యత

## - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



ట్రాఫిక్ రూల్స్ పాటించడం వాహనదారుల సామాజిక బాధ్యత అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆద్వర్యంలో వేములవాడ పట్టణంలో అరైవ్..అలైవ్..అలెర్ట్, రన్ ఫర్ రోడ్ సేఫ్టీ 2కే వాకథాన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ రూల్స్ పాటించడం పై విద్యార్థులు డ్యాన్స్ ప్రదర్శన ఆకట్టుకున్నది. డ్రంక్ అండ్ డ్రైవ్.. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడంతో జరిగే అనర్థాలను వివరిస్తూ విద్యార్థులు ప్రదర్శన ప్రతి ఒక్కరిని ఆలోచింపజేసింది. 2కే వాకథాన్ ను ప్రభుత్వ విప్, చొప్పదండి ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ జెండా ప్రారంభించారు. వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి చౌరస్తా నుంచి కోర్ట్ కాంప్లెక్స్ వద్ద ఉన్న మైదానం వరకు ముఖ్య అతిథులు, అధికారులు, ప్రజలు, విద్యార్థులు ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రమాదాలు నివారణకు ఆలోచన వచ్చిన వెంటనే వివిధ చర్యలను ఆచరణలో పెట్టిందని వెల్లడించారు. రోడ్డు పైకే వచ్చే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, దీంతో మీకు.. అలాగే రోడ్డుపై ప్రయాణించే మిగితా వాహనదారులు, రోడ్డు వెంట వెళ్ళే వారి రక్షణకు ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల బరిలో జనసేన

## - ఆర్ కే సాగర్

**సూర్య, సిరిసిల్ల టౌన్**



తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితోనే జనసేన పార్టీ ఉద్భవించిందని,యువత అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో తెలంగాణలో జనసేన పార్టీ పురుడు పోసుకుందని జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి ఆర్కే సాగర్ అన్నారు.జనసేన పార్టీ తెలంగాణలో అడుగు పెట్టింది.మొట్టమొదటిసారిగా జనసేన పార్టీలోకి చేరికలపర్వం సిరిసిల్ల నుండి మొదలైంది. శనివారం రోజున సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని శివనగర్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం లో జనసేన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి ఆర్ కె సాగర్ ఆధ్వర్యంలో 200 మంది యువకులు పార్టీలో చేరారు.వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు ఆర్కే సాగర్‌ను పూలమాలలు శాలువాలతో డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్కే సాగర్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం తెలంగాణలో జరిగిన ఉద్యమ స్ఫూర్తితోనే పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించారని అన్నారు. జనసేన పార్టీని పదవులు ఆశించో,డబ్బు ఆశించు పెట్టలేదని కేవలం యువతకు ఉపాధి మార్గాలు అందించాలనే లక్ష్యంతో పార్టీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పవన్ కళ్యాణ్ కు చేనేత కార్మికులు అంటే చాలా మక్కువ అని అందుకే ప్రతి సోమవారం చేనేత దుస్తులను ధరిస్తాడని గుర్తు చేశారు. ఇక్కడి పాలకుల నిర్లక్ష్యం వల్ల ఎంతో మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వారందరికీ అండగా నిలిచేందుకు పవన్ కళ్యాణ్ త్వరలో కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీలో నిలుస్తుందని స్పష్టం చేశారు. యువత ముందుకు వచ్చి ప్రత్యక్ష రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆర్కే సాగర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అడక్ కమిటీ సభ్యులు పెంటల మహేష్,ఉమ్మడి జిల్లా నాయకులు పైసా మేజెస్,ఉమ్మడి జిల్లా జాయింట్ కన్వీనర్ అల్లే శ్రీకాంత్,ముద్రకోల హరికృష్ణ, నాయకులు ఆడెపు సంతోష్,అన్నారం సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి-12న నిర్వహించే జాతీయ సమ్మెను విజయవంతం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర ప్రభుత్వ కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి-12వ తేదీన నిర్వహించే జాతీయ సమ్మెను విజయవంతం చేయాలనీ సిఐటియు ఆర్జీ-3 కార్యదర్శి దొమ్మటి కొమురయ్య అన్నారు.సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు)ఆధ్వర్యంలో ఆర్జీ-3 పర్సనల్ మేనేజర్ సుదర్శన్‌కి సమ్మె నోటీసు అందచేశారు. 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను పునరుద్ధరించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటికరణని మానుకోవాలని, కోల్ ఇండియా, సింగరేణిలోని బొగ్గు బ్లాక్‌లని ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పకూడదని, కమర్షియల్ మైనింగ్‌ని వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు గ్రాడ్యుటీ రూ.25 లక్షలు 2017 నుండి చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులకి హై పవర్ వేతనాలని చెల్లించాలని, 12వ వేతనకమిటీని నియమించాలని ఇతర అనేక కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే ఆపివేయాలని ఫిబ్రవరి-12వ తేదీన తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మె భారత దేశంలోని అన్ని సంఘాలు,ఫెడరేషన్లు, అసోసియేషన్లు, అన్ని రాజకీయ పార్టీలు బలపరుస్తున్న సమ్మె లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. మోదీ ప్రభుత్వ వినాశకర విధానాలను తిప్పికొట్టి తలదించుకునేలాగా సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏం.వెంకటేశ్వర్లు, ఈ.కుమార్, అహ్మద్ పాషా, కాతం రాజేష్, పి.విజేందర్ రెడ్డి, కె.వేణుగోపాల్ పాల్గొన్నారు.

# మోడీ, కేంద్ర మంత్రి బండి చిత్ర పటాలకు పాలాభిషేకం

**సూర్య - కథలాపూర్**

మండల కేంద్రంలో శనివారం ప్రధాని మోడీ, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చిత్ర పటాలకు మండల బిజెపి పార్టీ అద్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మారుతి, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం (ఎం జి ఎన్ ఆర్ ఈ జీ ఎస్) ద్వారా కేంద్ర మంత్రి మహిళా స్వశక్తి భవనాల నిర్మాణానికి రూ: 1 కోటి 1లా లక్షలు 11 సంఘ భవనాలకు మంజూరు చేయించారని తెలిపారు. ఈ నిధులు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులు అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టే కార్యక్రమాలు చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు, బొమ్మేన సర్పంచు చిందం సుధాకర్,నరెడ్ల రవి,ఆరే శివ, పిడుగు ఆనందరెడ్డి,దేశవేణి సునీల్ రెడ్డి, దండిక లింగం,కంటే రాజం, కల్లెడ ప్రసాద్,దయ్య లక్ష్మి నర్సయ్య, చిర్ణం రాజరెడ్డి, కాసోజీ ప్రతాప్,వినోద్,శ్రీకర్,నవీన్, శ్రీను, కిషోర్,రాజేష్, శ్రీకాంత్, మహేందర్, సాయి కిరణ్, నర్సయ్య,శేఖర్,సాయి పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు అవుతాం

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరం భాగస్వాములు అవుతామని గుండారం గ్రామ సర్పంచ్ జంగిలిపోచాలు పేర్కొన్నారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుల ఖాళీలు భర్తీ చేయాలని, మహిళా శక్తి భవనాల నిర్మాణం కొరకు ప్రభుత్వ భూమి అన్వేషించుట గురించి, గ్రామంలో ప్రత్యేక కార్మికులను నియమించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు వేగవంతంగా చేయుటకు తీర్మానాలు చేశారు. అలాగే గ్రామంలోని ప్రతి ఒక్కరూ గ్రామ విద్యలో భాగస్వాములు కావాలని సర్పంచ్ పోచాలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ అంబిరి రాజేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి బచ్చల ప్రసాద్,ఐకెపి సీసీలు బిక్షపతి, మల్లయ్య, వార్డు సభ్యులు బొడ్డు రవి, గాదె లత, థా మేర దేవయ్య, పిడుగు ఎల్ఐసి సదయ్య, గరిగంటి కృష్ణ, కారోబార్ రాచకొండ భీమరాజు, ఐకెపి వివో లు కలవేన రజిత, ఆకుల లత, పిల్లి విజయలక్ష్మి, సింగం లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

## - ఎమ్మెల్యేను కోరిన కురుమ సంఘం నాయకులు

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసిన జగిత్యాల పట్టణ కుర్మ సంఘ నాయకులు జగిత్యాల బీరయ్య ఆలయ అభివృద్ధికి 5 లక్షల నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోరే గంగమల్లు, అధ్యక్షులు పుల్ల మల్లయ్యా, కార్యదర్శి మహేష్,కోశాధికారి పోచమల్లయ్య,గట్టు రాజు,మల్లికార్జున్, డిష్ ప్రసాద్ , కురుమ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వాహనాలకు ఇబ్బందులు కలగకుండా కల్వర్ట్ లను నియమించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



భారీ వాహనాలకు ఇబ్బందులు కలగకుండా కల్వర్ట్ లను నియమించాలని నేషనల్ హైవే అధికారులకు బేగంపేట సర్పంచ్ మంథని చంటి కోరారు. రామగిరి మండలం బేగంపేట గ్రామ పరిధిలో నిర్మాణంలో ఉన్న నేషనల్ హైవే రహదారిపై ఏర్పాటు చేస్తున్న కల్వర్టుల అంశంపై నేషనల్ హైవే అధికారులు గ్రామానికి వచ్చి పరిశీలించారు. కల్వర్టుల ఎత్తు, వెడల్పు తక్కువగా ఉండటంతో గ్రామ ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గ్రామ సర్పంచ్‌తో పాటు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, ధాన్యం లారీల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతాయని విషయాన్ని వివరించారు. గ్రామస్తుల సమస్యలను శ్రద్ధగా విన్న నేషనల్ హైవే అధికారులు పరిస్థితిని పరిశీలించి అవసరమైన వివరాలను నమోదు చేసుకున్నారు.

# క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

**సూర్య చందుర్తి**



క్రీడల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని చందుర్తి జెడ్పీటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలం సనుగుల గ్రామంలో యువతకు టీ షర్టులు, బ్యాట్ బాల్‌లను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం పంపిణీ చేశారు, ఈ సందర్భంగా నాగం కుమార్ మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా చందుర్తి మండల మినీ క్రీడాస్థలం ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని గుర్తు చేశారు, గ్రామానికి చెందిన వేణు క్రీడాకారులకు క్రీడా దుస్తులు, చిరంజీవి బ్యాటు, బాల్స్, వార్డు సభ్యులు సాయి షిల్డ్ ల ను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య అనిల్, ఉప సర్పంచ్ స్వామి నాయకులు ఎగోలపు శ్రీనివాస్, నాగరాజు, ఎగోలపు అంజయ్యలు పాల్గొన్నారు.

# మండలంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా.

**- కళ్యాణ లక్ష్మి పథకం చెక్కుల పంపిణీ - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య - కథలాపూర్**

మండలంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని సిరికొండలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల కోసం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మార్చిన ఇందిరమ్మ రాజ్యంలో గత ప్రభుత్వం అమలు చేసిన ఒక్క పథకాన్ని రద్దు చేయకుండా అమలు చేస్తున్నామని తెలిపారు. పది సంవత్సరాల గత ప్రభుత్వం ఇవ్వని రేషన్ కార్డులు మా ప్రభుత్వం సన్న బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్టు



తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. 27 లక్షల 83 వేల అదనపు ఇంటి సభ్యులను రేషన్ కార్డులలో నమోదు చేసినట్టు చెప్పారు. నీరు పేదలకు పక్క ఇంటి నిర్మాణం కోసం వారీ స్వంత ఇంటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఒకో నియోజక వర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కోసం రూ: 200 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. సూరమ్మ ప్రాజెక్టు కుడి ఎడమ కాలువ భూ సేకరణ పూర్తి అయ్యిందని, పనుల్ని త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. అనంతరం మండల కేంద్రంలో చర్చి 25వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు వినోద్ కుమార్, ఎం పి డి వో శంకర్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి ,సర్పంచులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తుకు పునాది బాలికలు.

**- బాలికల చదువు కోసం వారి అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది - నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ వెల్లడి**

**సూర్య ఇందూరు**

దేశ అభివృద్ధికి పునాది బాలికలని, బాలికల చదువు కోసం వారి అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో ఉమెన్, చిల్డ్రన్, డిజబుల్డ్, సీనియర్ సిటిజన్ శాఖ వారి ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలపై దాడులు లేని సమాజాన్ని సాధించుకుందామని.. వారికి ఉన్న హక్కులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఆడపిల్లలను



సంరక్షించుకుందాం వారికి మంచి జీవితాలను ఇద్దామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. బాలికలు అంటే భవిష్యత్ తరాలకు పునాది అని ఆయన అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం బేటి బచావో బేటి పడావో పథకం ద్వారా బాలికల సంరక్షణ, విద్యకు పెద్దపీట వేస్తుందని అలాగే బాలికల భవిష్యత్తు భద్రత కోసం సుకన్య సమృద్ధి యోజన, పోషకాహారం కోసం పీఎం పోషణ్ పథకం, గ్రామీణ ప్రాంతాల్లో బాలికల విద్య కోసం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు మరియు పదోతరగతి తర్వాత చదువు కొనసాగించేందుకు జాతీయ బాలికల విద్య ప్రోత్సాహక పథకం వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని వాటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే గారు సూచించారు. బాలికలు చదువుకుంటే ఒక కుటుంబమే కాదని ఒక తరానికి మార్గం నిర్దేశకం అవుతారని ఆయన అన్నారు. దయచేసి బాలికల తల్లిదండ్రులు వారి చదువుల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరిని చదివించాలని తల్లిదండ్రులకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అప్పుడే ప్రతి ఒక్కరు అభివృద్ధి పతానా నడుస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ చైల్డ్ రైట్స్ కమిషన్ మెంబర్ పద్మ లత , డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రసూల్ బి , డిస్టిక్ స్పోర్ట్స్ ఆఫీసర్ పవన్ కుమార్ , సిడిపిఓలు సౌందర్య, పద్మ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 12వ వార్డులో ఎమ్మెల్యే మదన్ మోహన్ విస్తృత పర్యటన

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 12వ వార్డులో ఎమ్మెల్యే మదన్ మోహన్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు, స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా 12వ వార్డులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ పనుల పురోగతిని పరిశీలించి, నాణ్యతతో పాటు పనులను వేగవంతం చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.

వార్డులో మౌలిక వసతులు వేగంగా అభివృద్ధి చెందుతున్నందుకు స్థానిక ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎల్లారెడ్డి



పట్టణం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. బస్ స్టాండ్ అభివృద్ధి, మినీ ట్యాంక్ బండ్, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, మార్కెట్?లో షాపింగ్ కాంప్లెక్స్?ల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు పట్టణంలో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తోందని స్పష్టం చేశారు. అదేవిధంగా, సేవాలాల్ జగదంబ మాత ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయం తప్పకుండా ఉంటుందని హామీ ఇచ్చారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ఎల్లారెడ్డి పట్టణ రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని అన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని, ఎల్లారెడ్డి పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు

# కామారెడ్డిలో సివిల్ సప్లై కార్యాలయంలో ఎసిబి విస్తృత తనిఖీలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో అవినీతి నిరోధక శాఖ అధికారులు విస్తృత తనిఖీలు చేపడుతున్నారు శనివారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో శాఖ కార్యాలయంలో ఫైళ్లను తనిఖీ చేయడంతో పాటు సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు ఉదయం నుంచి సోదాలు కొనసాగుతున్నాయి పూర్తి వివరాలు త్వరలో వెల్లడి కారున్నాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు కార్యాలయ సిబ్బందిని ప్రశ్నిస్తూ వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఈ సోదాలలో ఏసీబీ డిఎస్పి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం.





## సూరంపేట బీట్ లో ఆల్ ఇండియా టైగర్ ఎస్టీమేషన్ సర్వే

**సూర్య కొడిమ్యాల**

కొండగట్టు సెక్షన్ పరిధిలో గల సూరంపేట బీట్ లో అటవీశాఖ ఆధ్వర్యంలో శనివారం ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేట్ సర్వే ప్రారంభమైంది. ఈ సర్వే ప్రతి నాలుగేళ్లకోసారి జరుగుతుందని జిల్లా అటవీశాఖ అధికారి రవిప్రసాద్ తెలిపారు. ఎఫ్ఆర్ఓ గులాం మొయినోద్దీన్ తో కలిసి సర్వేను పరిశీలిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటి మూడు రోజులు శాఖాహార జంతువులను, తర్వాతి మూడు రోజులు మాంసాహార జంతువులను లెక్కిస్తారని తెలిపారు. అటవీ ప్రాంతంలో మనుబోతు, కొండగొర్రె, ఎలుగుబంటి, దుప్పి తదితర అటవీ జంతువుల ఆనవాళ్లను గుర్తించాల్సి ఒదిగా సిబ్బందికి సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని జంతువులకు నీటికొరత లేకుండా సాసర్ పిట్స్ ఏర్పాటు చేయాలని, అగ్ని ప్రమాదాల నుండి అడవులను రక్షించడంలో ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మౌనిక, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, బేస్ క్యాంప్ మహేందర్, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలి

**సూర్య, హుజురాబాద్ రూరల్.**

విద్యార్థులు కేవలం చదివే కాకుండా సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలని హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొపెసర్ డాక్టర్ కే. లింగారెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం శాలపల్లి - ఇందిరానగర్ గ్రామంలో జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం లో అవగాహన కార్యక్రమం జరిగింది. గ్రామంలో వాలంటీర్లు రోడ్లను మోరీలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ కోడిగూటి కిరణ్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బీ.రమేష్ , వైస్ - ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఓదేలు కుమార్ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎంబాడి రవి, లోఖండే రవీందర్, అధ్యాపకులు గణేష్ , మాదవి, రాజేంద్రం , కిరణ్ కుమార్ , రాజ కుమార్ పి. రవి ప్రకాష్ రావు, శ్రీకాంత్, సాయికుమార్, అరుణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని మంత్రి కి వినతి

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణంలో విలేఖరులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, అట్టి స్థలంలో ఇండ్లు మంజూరు చేయాలని, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కు స్థలం కేటాయించాలని కోరుతు రాయికల్ ప్రెస్ క్లబ్ (జె ఎ సి) సభ్యులు కార్యవర్గం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. రాయికల్ పట్టణం లోని డబుల్ బెడ్ రూమ్ దగ్గర ఖాళీగా ఉన్న దాదాపు రెండు ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఖాళీగా ఉందని, అట్టి భూమిలో అనేక సంవత్సరాల నుండి జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం కోరుతున్నప్పటికీ స్పందన లేదని, అనేక మంది జర్నలిస్టులు స్వంత ఇల్లు లేక అద్దె ఇండ్ల లో కాలం వెల్లదీస్తున్నారని తమరు స్పందించి ఖాళీగా ఉన్న అట్టి స్థలాన్ని కేటాయించ గలరని కోరారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కొరకు తహసిల్దార్ కార్యాలయం రోడ్ లో ఉన్న బస్టాండ్ వద్ద ఖాళీగా ఉన్న స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతకుంట సాయికుమార్, ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్లజగదీశ్వర్ ,ఉపాధ్యక్షులు సింగని శ్యామ్ సుందర్ యాచామనేని కిరణ్ బాబు, సహా కార్యదర్శి తిరుమల శంకర్ గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్, మాజీ అధ్యక్షులు వాసరి రవి, మాజీ కోశాధికారి మచ్చ శేఖర్, సభ్యులు అందె రంజిత్ తీగుల్ల గోపి ,గన్నవరం గంగాధర్, ఓరగంటి భీమ్ రాజ్ అనుపురంలింబద్రి ఎండి ఇర్ఫాన్ గట్టుపల్లి నరేష్, గంట్యాల ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

